# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

సభ్యత్వ నమోదులో మనం ముందుండాలి


సంపుటి:01 | సంచిక:13 | మంగళవారం | అక్టోబర్ 29, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




# దీపావళి ఎవరికి వెలుగులు నింపుతోంది..?



-టపాసుల్లో తిక మక పెట్టి అమ్మేవారికా
-అధిక రేట్లకు అమ్మినా కొన్నవారికా
-అవకతవకలు ఉన్నా ఆదమరుస్తున్న అధికారులుకా
-ఐడి కార్డు చూపించి అందిన కాడికి దోచుకున్న వారికా
-అనుమతులు ఒకటి అమ్మేది ఇంకొకటి వారికా
-అసోసియేషన్ అని చెప్పి అందరిని గుప్పిట్లో ఉంచుకున్న వారికా
-అవి అసలివా నకిలివా అన్న ఆలోచన లేని వారికా...
-అందరూ కలిసి మోసం చేసినా ఏమిచేయలేని ప్రజలదా
-అమావాస్య చీకట్లు తొలగిస్తున్నారా...
కళ్ళకు కట్టుతున్నారా..
-అందరి కళ్ళల్లో వెలుగులు నింపుతార ...
-ఉన్న వెలుగును దూరం చేస్తారా...
-ఈ వెలుగులు ఎవరికి లాభం... ఎవరికి నష్టం...

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమావాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి.

మిగతా 2లో





# ఇదేనా పోలీసింగ్..?

ఎందుకింత నిర్లక్ష్యం..
ఏమిటీ వీరి నిర్వాకం..
మహిళలంటే చిన్న చూపా
లేక గౌరవమే లేదా..

చచ్చి పోతేనో లేక
ఇంకేదయినా జరిగితేనే...
పేరుకేనా మహిళా హోం మంత్రి
ఇలా అయితే మహిళా రక్షణ
కాదు భక్షనే...
ఇంకెప్పుడు మారతారు వీరు...
వీరితో రక్షణ కష్టమేమో..
ఇక న్యాయమన్నది
కాగితాలలో
రాసు కోవడానికే ..
ఎందుకిలా.. ఏమిటీ ఇలా

(కృష్ణ సింధు,ప్రజాభూమి ప్రతినిధి,క్రైం)


శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు.శాంతిభద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత. వారు స్థానిక, ప్రాంతీయ లేదా జాతీయ పోలీసు బలగాలు వంటి ప్రభుత్వ సంస్థలు లేదా విభాగాల కోసం పని చేస్తారు, పోలీసు అధికారులు సాధారణంగా ఆత్మరక్షణ, తుపాకీలను ఉపయోగించడం, అరెస్టు విధానాలు, ట్రాఫిక్ నియంత్రణ, గుంపు నియంత్రణ, అత్యవసర ప్రతిస్పందన వంటి వాటిని నిర్వహి స్తూ ఉంటారు.భద్రతను పరిశీలిస్తున్న పోలీస్వారి విధుల్లో తరచుగా కేటాయించిన ప్రాంతాలలో పెట్రోలింగ్, అత్యవసర కాల్‌లు, సంఘటనలకు ప్రతిస్పందించడం, నేరాలను పరిశోధించడం, అనుమానితులను ఇంటర్వ్యూ చేయడం, సాక్ష్యాలను సేకరించడం, అరెస్టులు చేయడం, కోర్టులో సాక్ష్యమివ్వడం, ఇతర చట్టాన్ని అమలు చేసే సంస్థలు, సిబ్బందితో కలిసి పనిచేయడం వంటివి ఉంటాయి. సమాజంలో పోలీసుల పాత్ర సాధారణంగా ప్రజా భద్రతను నిర్వహించడం, చట్ట నియమాలను సమర్థించడం, అయితే వారి బాధ్యతలు, అధికారాలు వారు సేవ చేసే దేశం లేదా ప్రాంతాన్ని బట్టి మారవచ్చు.కానీ అదే పోలీస్ అందుకు భిన్నంగా మారిపోయిందనే అపవాదు మూటగట్టుకొంటోంది.

ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న సంఘటనలు పునరావృతం కాకుండా చేయడం లో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నట్లు కూడా వదంతులు వినిపిస్తున్నాయి. నేరాలు కట్టడి చేయాల్సిన బాధ్యత ఉన్నా ఆర్థిక రాజకీయ ప్రయోజనాలు ఆశించి లేక నిర్లక్ష్యం లేక తమ వ్యక్తిగత భావాలను అపాదించి అబలకు అన్యాయం చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి.ఇందుకు ఉదాహరణ గా సత్యనారాయణపురం పోలీసుల నిర్లక్ష్యం చూస్తేనే అర్థమవుతుంది. వందలాదిమంది ప్రేక్షకుల మధ్య అక్కడ జరుగుతున్న కార్యక్రమంతో సంబంధం లేకున్నా తాను ఓ మహిళా అనే విషయాన్ని కూడా మరిచి సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి చంపే ప్రయత్నం చేసినా పోలీసులకు పిర్యాదు చేసినా పట్టించుకోకుండా ఉన్నారంటే ఇదేనా మహిళల పట్ల పోలీసులకు ఉన్న చిత్తశుద్ధి అన్నది తెలియవస్తుంది.ఇందుకేగా సమాజంలో అనేక రకాల పరిణామాలు జరిగేది.నటి కాదంబరి జైత్వాని ఉదంతంలో పోలీసులే అన్యాయం చేశారని ఐపీఎస్ లను సస్పెండ్ చేయడం చూస్తే ఇంకెక్కడ మహిళలకు న్యాయం జరుగుతుందనేది ఆలోచన చేయాల్సిందే.

ఇంకెంత మంది పోలీసులను సస్పెండ్ చేస్తే న్యాయం జరుగుతుందో అంటే ఆ వ్యవస్థ పై ప్రజలకు ఉన్న నమ్మకం సన్నగిల్లిపోతుంది. కొంత మంది పోలీసుల కారణం గా మొత్తం వ్యవస్థ కే మాయని మచ్చగా మారుతుంటే మారదు ఈలోకం అన్న ధోరణికి వచ్చేస్తోంది ఈ సమాజం.కొన్ని సహస్రాబ్దులుగా భారతదేశంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు లోనౌతూ వచ్చింది. ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగివున్న భారతీయ మహిళలు మధ్యయుగంలో అధమ స్థాయికి అణచబడటం, అనేకమంది సంఘ సంస్కర్తలు తిరిగి వారికి సమాన హక్కుల కల్పన కోసం కృషి చేయడం, ఇలా భారతదేశంలో మహిళల చరిత్ర అనేక సంఘటనల సమాహారంగా ఉంది.

మిగతా 2లో

## ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి నిధులు విడుదల



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించిన సంగతి తెలిసిందే. దీపావళి సందర్భంగా ఈ నెల 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుంది. కాగా, తాజాగా కూటమి ప్రభుత్వం ఈ పథకానికి నిధులు విడుదల చేసింది. ఉచిత గ్యాస్ సిలిండ్ పథకానికి సంబంధించి తొలివిడతలో రూ.895 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.. గ్యాస్ కంపెనీలు, పౌరసరఫరాల ఉమ్మడి ఖాతాలకు నిధులు సమకూరుస్తుంది.ఇక, ఈ పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నారు. అయితే ముందుగా వినియోగదారులు గ్యాస్ సిలిండర్ కోసం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. సిలిండర్ డెలివరీ అయిన రెండు రోజుల్లోగా రాష్ట్ర ప్రభుత్వం ఖాతాదారుల ఎకౌంట్లలో నగదు జమ చేస్తుంది. పట్టణ ప్రాంతాలు వారికి... పేమెంట్ చెల్లించిన 24 గంటల్లో డీబీటీ ద్వారా డబ్బును జమ చేస్తుంది. అదే, గ్రామాల్లోని వారికి 48 గంటల్లో నగదు జమ అవుతుంది.

## విద్యాసాగర్ కు షాక్.. పిటిషన్ కొట్టేసిన హైకోర్టు..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ముంబయి సినీనటి కాదంబరీ జెత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను భద్రపరచాలని కుక్కల విద్యాసాగర్ గతంలో పిటిషన్ వేశారు. ఈ కేసులో ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. తాజాగా ముంబై నటి కేసులో తన రిమాండ్ ను రద్దు చేయాలని కోరుతూ కుక్కల విద్యాసాగర్ వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. గతంలో విజయవాడ కోర్టు తనకు విధించిన రిమాండ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ.. హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. మరోవైపు ఇటీవలే పిటిషన్ తేలేవరకు బెయిల్ పిటిషన్ విచారణకు ట్రయల్ కోర్టును ఒత్తిడి చేయబోమని ఆయన తరపు న్యాయవాది ధర్మాసనానికి వివరించారు. కింది కోర్టులో జరగనున్న విద్యాసాగర్ కస్టడీ పిటిషన్‌పై విచారణకు ఒత్తిడి చేయబోమని పోలీసులు హైకోర్టుకి హామీ ఇచ్చారు. ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు.

## చంద్రబాబు సంపద సృష్టి.. అందుకే వాటికి లైసెన్స్ : విజయసాయి రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన పై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. చంద్రబాబు సంపద సృష్టిలో భాగంగా గ్రామాల్లో బెల్ట్ షాపులకు లైసెన్స్ ఇచ్చేస్తున్నారని ఆరోపించారు. దీనికోసం టీడీపీ సిండికేట్ వ్యాపారులు జనా భా ప్రాతిపదికన ధర నిర్ణయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి స్పందించారు. ముఖ్యంగా అధిక మొత్తం వెచ్చించి మద్యం దుకాణాలను దక్కించుకున్న టీడీపీ సిండికేట్ వ్యాపారులు గ్రామాల్లో బెల్ట్ షాపులు లైసెన్స్ ఇచ్చేస్తున్నారు.

మిగతా 2లో

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది



2లో

దేశ రక్షణ రంగంలో కీలక ఘట్టం
ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ
ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్

## పేదల ఇళ్ల నిర్మాణానికి స్థల వితరణ.. వృద్ధురాలు నరిశెట్టి రాజమ్మ



2లో

అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి

## చంద్రబాబు సంపద సృష్టి.. అందుకే వాటికి లైసెన్స్

మొదటిపేజీ తరువాయి

బెల్ట్ షాపులు కోసం జనాభా.. మద్యం విక్రయాల స్థాయిని బట్టి రెండు లక్షల వరకు బెల్ట్ షాపులు లైసెన్స్ ఇచ్చేస్తున్నారు.

బెల్ట్ షాపుల్లో స్థానిక టీడీపీ నాయకులే మొత్తం ప్రక్రియల్లో చక్రం తిప్పుతున్నారు. ఎక్సైజ్ అధికారులు అటు వైపు చూడకుండా దరిదాపుల్లో మరో బెల్ట్ షాపు ఏర్పడకుండా సిండికేట్ వ్యాపారులే అన్నీ చూసుకుంటున్నారు.

అందుకే టీడీపీ ప్రభుత్వాన్ని దొంగ ప్రభుత్వం.. దోపిడీ ప్రభుత్వమని ఘాటైన విమర్శలు చేశారు విజయ సాయిరెడ్డి.

# ఇదేనా పోలీసింగ్..

మొదటిపేజీ తరువాయి

ఆధునిక భారతదేశంలో మహిళలు దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ సభాపతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించారు. భారతదేశపు ఇటీవలి రాష్ట్రపతి కూడా ఒక మహిళే. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పురుషులకు ఒక ఆచారం, శతాబ్దాలుగా ఈ అన్యాయమైన చికిత్స కొనసాగుతోంది.

స్త్రీలకు ఆస్తి ఉండకూడదు, వారి స్వంత తల్లిదండ్రుల ఆస్తులలో వారికి వాటా ఉండదు, వారు ఓటు హక్కును ఎన్నడూ అనుభవించలేదు. వారి స్వంత జీవనశైలి లేదా ఉద్యోగాన్ని ఎంచుకునే స్వేచ్ఛ పూర్తిగా లేదు.ఇప్పుడు మహిళా సాధికారత అంటే వారి శక్తిని, స్వంత పనులు చేసుకోగలుగుతున్నారు.అంటే స్వంత భౌతిక ఆస్తులు, మేధో వనరులు స్వంత భావజాలాలపై నియంత్రణ కలిగి ఉండటం లాంటివి.ప్రాచీన భారతీయ కాలంలో మహిళా సాధికారత ప్రాచీన భారతీయ సంస్కృతిలో స్త్రీలను పురుషులతో సమానంగా పరిగనించారు. లింగ వివక్ష లేదు, దానికి బదులుగా స్త్రీలను సమాజం గౌరవించింది. ఆ సమయంలో సమాజం స్త్రీలను తల్లిగా పరిగణించింది. విద్యను స్వీకరించడానికి స్వేచ్ఛగా ఉన్న వారి పూర్తి ప్రాథమిక హక్కులను అనుభవించేవారు, ఆ సమయంలో ఋషుల భార్యలు తమ భర్తలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడానికి ఇష్టపడతారు, వారిని అర్ధాంగిని అని కూడా పిలుస్తారు. ఆ కాలంలో పురుషులు జీవించినట్లే స్త్రీలు కూడా సమాన జీవితాన్ని గడపవలసి వచ్చింది. భారతీయ చరిత్రలో స్త్రీలు తమ జీవితంలో రెండు విషయాలను ఎదుర్కొన్నారు, ఒకటి లొంగడం మరియు విముక్తి. కాలక్రమేణా, వారి స్థానాలు మారవచ్చు కానీ వేద యుగంలో, వారు మరణాలు ఆదర్శాలను రక్షించే సంరక్షకులకు పూర్తి చిహ్నంగా ఉన్నారు.

గార్గి, మైత్రేయి, సీత, ద్రౌపది అలప యొక్క సాఫల్యం ఈ యుగపు మహిళలకు అత్యంత ఆదర్శవంతమైన పాత్రగా మారుతుంది. ఈ స్త్రీలు అనేక రంగాలలో పురుషులతో పోటీ పడేవారు వారి హక్కులు సమానత్వాన్ని పొందారు ఆనందించారు, వారిపై ఎటువంటి పరిమితులు లేవు వారు గొప్ప సంపద ,ఆస్తిని కలిగి ఉన్నారు.

దానితో పాటు, వారి సంతానానికి మార్గనిర్దేశం చేసే విషయంలో కూడా వారు చాలా బలంగా చెప్పేవారు. వేదాల యొక్క పురాతన గ్రంథంలో, మానవుల భావన సమాజానికి పునాది, తైత్తిరీయ సంహితలో స్త్రీ పురుషులు బండికి ద్విచక్రంగా పరిగణించబడ్డారు. వేదాలు సమాజానికి అందించిన ఈ పాఠాలు స్త్రీ పురుషుల మధ్య సమానత్వానికి మంచి ఉదాహరణలు.ఇంతటి ఘన చరిత్ర ఉన్న ఆనాటి నుండి నేటి యుగం వరకు మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాల తీరు ఆక్షేపనీయంగా ఉంది.మహిళలు ఓ వైపు రాణిస్తున్న మరో వైపు రక్షణ లేక నరరూప రాక్షసుల చేతిలో రాలిపోతున్నారు.దీనికి ముగింపు ఉంటుందా అంటే మౌనమే సమాధానం. ఈ మౌనం ఎందుకో మరి .

# దీపావళి ఎవరికి వెలుగులు నింపుతోంది..?

మొదటిపేజీ తరువాయి

నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి.

అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి. దీన్ని నరక చతుర్దశి జరుపుకుంటారు ఇంతటి విశిష్టత ఉన్న మహపర్వదినాన్ని కొంతమంది మహానుభావులు ఏ విదంగా జరుపుకునే వెసులుబాటు చేస్తున్నారంటే అది అప్పటి నరకాసురిడే ఎంతో మేలు అన్న విదంగా ఉంది. కారణం ప్రజల మనోభావాలు దెబ్బతీసేందుకు అన్ని వ్యవస్థలు కూడా సిద్ధంగా ఉన్నాయని చెప్పాల్సిందే. దీపావళి అంటే గతంలో ప్రతి ఇంటిలో నూనె దీపాలు వెలిగించి ఊరు వాడ వెలుగులు నింపుకొని అమ్మవారిని కొలుచుకుని ఈ వెలుగులు సంపూర్ణంగా ఉండేలా చూడాలని ప్రార్థించే వారు. వీటికి తోడు టపాసులు దీపావళి బాంబులు పేల్చుకుని సంబరాలు చేసుకునే వారు కానీ నేడు దీపావళి వెలుగులు ఎవరికి అంటే అదేమిటీ అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీపావళి వెలుగులు పేరిట రూపాయిది పది రూపాయలు అమ్మి సొమ్ము చేసుకునే వారికా లేక అనుమతులు ఇచ్చాం ఇక అన్నీ సక్రమంగా ఉన్నాయని చెతులు దులుపుకొనేవారికా లేక ఏమి జరిగితే మాకెమి జరిగినప్పుడు చూద్దాం అప్పుడు అన్నీ వ్యవస్థ లను మ్యానిపులేట్ చేద్దా మంటూ మేమున్నాం వారి వెనుక అని అక్కడ జరిగే అన్యాయం లో పాలుపంచుకునే వారికా అన్నది అర్థం కానీ పరిస్థితి. సమాజంలో ఏ చిన్న అవకాశం ఉంటే దానిని నగదు రూపేణా మార్చుకునే ఈ రోజుల్లో కట్టడి చేయాల్సిన వ్యవస్థలు కూడా చోద్యం చూస్తూ ఉన్నాయని చెప్పడం లో సందేహం అక్కర్లేదు. అంతిమంగా ప్రజలే అన్నీ నష్టపోవడమే జరుగుతుంది. అసలు టపాసులకు జీఎస్టీ ఉంటుందా ఉంటే ఎలా పరిగణనలోకి తీసుకంటారు.రేట్లు అధిక ధరలు ఉన్నాయా లేక ప్రజలకు అందుబాటులో ఉన్నాయా అనేది ఎవరు నిర్ధారించేది.ఒక వేల నిర్ధారిస్తే ఆ నిర్ధారణ ప్రకారం అక్కడ లావాదేవీలు జరుగుతున్నాయా లేదా అన్నది చూసి అక్కడ ఏద యినా లోపం ఉంటే కట్టడి చేసే అధికారులు ఎక్కడ ఉన్నారన్నది డాలర్ల ప్రశ్న. బెజవాడ భవనిపురం లో ఉన్న టపాసుల వ్యాపారి ఒకరు ఇప్పటికే దాదాపు రెండు లక్షల రూపాయలు పత్రికా వ్యవస్థ కు ఇచ్చుకున్నాము ఇందులో ఏది అసలు ఏది ఒరిజినల్ అనేది నిర్ధారణ చేస్తే ఇంకో యాబై వేల రూపాయలు ఇస్తామని ఈ ఓ పాత్రికేయుడి దగ్గర వాపోవడం విడ్డురంగా ఉంది. ఇలా అయితే గన్నవరం తో పాటు ఇతర ప్రాంతాల్లో ఇంకెన్ని లక్షలు చెల్లించుకున్నారు. ఇక మిగిలిన వ్యవస్థలకు ఇంకెన్ని లక్షలు చెల్లించారనేది అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దీపావళి వెలుగులు అని ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడుతూ ఉత్తుత్తి మాటలు మాట్లాడేవారికి ఆ అమ్మవారే అన్నీ చూడాలని పలువురు ప్రజలు వేడుకొంటున్నారు.

# విద్యుత్ ఛార్జీలు పెంచితే ఉద్యమిస్తాం

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,ప్రొద్దుటూరు:




దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించి, ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తూ, నెలకు రూ.200 లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటిస్తున్న ప్రభుత్వం, మరోవైపు విద్యుత్ ఛార్జీల మోత మోగిస్తోందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆక్షేపించారు. విద్యుత్ ఛార్జీల పెంపు 70 శాతం వినియోగదార్లపై ప్రభావం చూపుతుందన్న ఆయన, ప్రతి కుటుంబంపై నెలకు రూ.400 భారం పడుతుందని వెల్లడించారు. అలా ఒక చేయితో రూ.200 ఇస్తూ, మరో చేయితో రూ.400 లాక్కుంటున్నారని దుయ్య బట్టారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే విరమించాలని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే, ఛార్జీలు పెంచితే ఊర్కోబోమని, ఉద్యమిస్తామని ప్రకటించా రు. సోమవారం ప్రొద్దుటూరులోని క్యాంపు కార్యాలయంలో రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.అధికా రంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మర్చి, నాలుగు నెలల్లోనే మాట తప్పారని, ఇది ఏ మాత్రం సరికాదని, కచ్చితంగా 5 ఏళ్లు ఛార్జీలు పెంచొద్దని రాచమల్లు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల వినియోగదారులపై ఏటా రూ.6073 కోట్ల భారం పడుతుందని చెప్పారు. విద్యుత్ వినియోగదార్లలో 70 శాతం నెలకు 200–300 యూనిట్లు వాడుతు న్నారని, అందుకే వారినే టార్గెట్ చేసి, ఛార్జీలు పెంచుతున్నారని ఆక్షేపించారు. ఒక్కో యూనిట్‌కు రూ.1.67 పెంచడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగితే, అయిదేళ్లలో ప్రజలు కనీసం తిండి కూడా తినలేని పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ మహమ్మారి అన్నింటిపై తీవ్ర ప్రభావం చూపినా, రష్యా– ఉక్రెయి న్ యుద్ధం కారణంగా బొగ్గు కొరత ఏర్పడినా, విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో ఎక్కడా లోటు లేకుండా చూశా మని రాచమల్లు వెల్లడిం చారు. చివరి ఏడాది వరకు విద్యుత్ చార్జీలు పెంచని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కానీ, ఈ ప్రభుత్వం నాలుగు నెలలకే ఛార్జీల మోత మోగించడమే కాకుం డా, అందుకు గత ప్రభుత్వం కారణ మం టూ నిందిస్తున్నారని ఆక్షేపించారు. తమ హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా, దళిత బిడ్డ లకు నెలకు 200 యూనిట్లు, దోభీఘాట్లకు ఉచితం, చేనేత మగ్గాలకు 100 యూనిట్లు, సెలూన్లకు 150 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేశామని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ సబ్సిడీ రూపంలో గత ప్రభుత్వ హయాంలో రూ.637 కోట్లు ఇస్తే, అదే చంద్రబాబు హయాంలో 2018–19 మధ్య కేవలం రూ.235 కోట్లు మాత్రమే ఇచ్చారని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వివరించారు.

# వైయస్ జగన్ సంపద సృష్టిస్తే.. కూటమి నేతలు దోచుకుంటున్నారు

మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే సంపద సృష్టిస్తానని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికిన చంద్రబాబు వరుస పెట్టి ప్రజల ఆస్తులు అమ్మేయడమే కాకుండా, నాలుగు నెలల్లోనే రూ.47 వేల కోట్లు అప్పు చేశారని వైయస్ఆర్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆక్షేపించారు. సంపద సష్టిస్తామని తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడమే కాకుండా, ప్రజల ఆస్తులను దొడ్డిదారిన తన అనుచరుల జేబుల్లోకి మళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) సోమవారం మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్ హయాంలో నిధులకు ఇబ్బంది లేకుండా పోర్టుల నిర్మాణాలు మొదలుపెడితే, చంద్రబాబు ఆ పనులు పూర్తి చేయకుండా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టు పనులను నాలుగు నెలలుగా అటకెక్కించి, ఇప్పుడు ప్రైవేటుపరం చేస్తున్నారని మాజీ మంత్రి దుయ్యబట్టారు. గత ప్రభుత్వంలో రామాయపట్నం పోర్టు రూ.3,736 కోట్ల వ్యయంతో శరవేగంగా నిర్మాణం జరుపుకున్నా, ఎన్నికల కోడ్ వల్ల ప్రారంభానికి నోచుకోలేదని చెప్పారు. విభజన చట్టంలో ఆ పోర్టును పూర్తి చేయాలని ఉన్నా 2014–19 మధ్య ఇదే బీజేపీ, జనసేన, టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. మచిలీపట్నం పోర్టును ఆరు నెలల్లో పూర్తి చేసి షిప్ తెస్తానని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు, ఆ పని చేయకపోగా, నాలుగు నెలల్లోనే దాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని ఆక్షేపించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.5156 కోట్ల వ్యయ అంచనాతో ఆ పోర్టు పనులు మొదలుపెట్టి, 50 శాతం పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక శ్రీకాకుళం జిల్లాకు మణిహారం వంటి మూలపేట పోర్టు పనులు కూడా రూ.4360 కోట్ల వ్యయ అంచనాతో మొదలుపెడితే, చంద్రబాబు ప్రభుత్వం ఆ పనులు కూడా అటకెక్కించిందని పేర్ని నాని చెప్పారు. జగన్‌గారు సృష్టించిన వాటి సంపద పంచుకునేందుకు డెవలప్‌మెంట్–ఆపరేషన్–మెయింటెనెన్స్ (డీఓఎం) పేరిట అమ్మకానికి పెట్టారని ఆయన ఆగ్రహించారు.

నాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా చంద్రబాబు 56 ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జల సంపదను చంద్రబాబు దొడ్డిదారిన తన వందిమాగధులకు దోచిపెడుతున్నాడని పేర్ని నాని ఆరోపించారు. పేదలకు మెడికల్ విద్యను అందించాలని తపించిన జగన్‌గారు, ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టి, గత విద్యా సంవత్సరం నాటికి 5 కాలేజీలు పూర్తి చేసి, అడ్మిషన్లు కూడా సాధించారని తెలిపారు. ఈ ఏడాది కూడా మరో 5 కాలేజీల నిర్మాణం పూరైతే, అడ్మిషన్లు జరగాల్సి ఉండగా, చంద్రబాబు వైఖరి వల్ల అవి ప్రారంభం కాలేదని చెప్పారు. పూరైతిన వాటితో పాటు, నిర్మాణంలో ఉన్న మొత్తం కొత్త మెడికల్ కాలేజీలను ఇప్పుడు ప్రైవేటుపరం చేస్తున్నా ర ని దుయ్యబట్టారు. సంపద సృష్టిస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. విశాఖలో ప్రభుత్వ భూములు అమ్ముతున్నా ఆంధ్రజ్యోతి, ఈనాడు లాంటి మీడియా సంస్థలు ఎందుకు రాయడం లేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. నాడు వైయస్సార్‌సీపీ హయాంలో బాదుడే బాదుడు అంటూ రోజూ నానా హంగామా చేసిన, ఆ వర్గం మీడియా ఇప్పుడు కూటమి పాలనలో నిత్యావసరాల ధరలు దారుణంగా మండుతున్నా నోరెత్తడం లేదని ఆక్షేపించారు. అయిదేళ్లు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల మందు హామీ ఇచ్చిన చంద్రబాబు, నాలుగునెలల్లోనే దాన్ని మర్చి విద్యుత్ ఛార్జీలు పెంచుతూ వినియోగదార్లపై ఏకంగా రూ.6,073 కోట్ల భారం వేస్తున్నా, ఆ వర్గం మీడియా స్పందించడం లేదని గుర్తు చేశారు. కనీసం నైతిక బాధ్యతగా.. 4 నెలలకే మాట తప్పడం ఏంటని చంద్రబాబును మోస్తున్న ఆ మీడియా ప్రశ్నించాలని సూచించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే 2014–15 నాటికి రెండు డిస్కంల నష్టాలు రూ.6,625.88 కోట్లు కాగా, 2019 నాటికి అవి రూ.28,715 కోట్లకు చేరాయని, ఐదేళ్లలో చంద్రబాబు అసమర్థత వల్ల విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలు 34 శాతం (రూ.22,088.12 కోట్లు) పెరిగాయని పేర్ని నాని వెల్లడించారు.

## చంద్రబాబు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ మార్చేశారు



మాజీ మంత్రి ఆర్కే రోజా ట్వీట్

ప్రజాభూమిప్రతినిధి,చిత్తూరు:

వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా విద్యాంధ్రప్రదేశ్ కోసం పనిచేస్తే, ప్రస్తుత సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఏపీలో బెల్టుషాపులను ఎలా నిర్వహిస్తున్నారో.. చిన్నపిల్లల్ని.. విద్యార్థుల ని పెట్టి మద్యం అమ్మిస్తున్నారు. ఇది ఎక్కడో కాదు. చంద్రబాబుకి ఓటేసిన ఆంధ్రప్రదేశ్‌లోనే. తణుకులో ఇలా విచ్చల విడిగా మద్యం బెల్టు షాపులు వెలిశాయి. టీడీపీ నేతలే మద్యం షాపులు, బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఇళ్ల మధ్యలో, మహిళలు నడిచేమార్గాల్లో, చిన్నపిల్లల్ని పెట్టి ఇలా మద్యం అమ్ముతున్నారు. ఇదేనా.. మంచి ప్రభుత్వం?. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి. ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. పిల్లలని పెట్టి మద్యం అమ్మించడం భావ్యమేనా?'' అని రోజా సూటిగా ప్రశ్నించారు.

## నేడు వైయస్ జగన్ పులివెందుల పర్యటన



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేడు వైయస్ఆర్ జిల్లా పులివెందులలో పర్యటించనున్నారు.మంగళవారం ఉదయం 10 గంటలకు బెంగళూరు నుంచి వైయస్ జగన్ బయలుదేరి 10.45 గంటల ప్రాంతంలో ఇడుపులపాయ చేరుకుంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. వైయస్ జగన్ మూడు రోజుల పాటు పులివెందులలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## పేదల ఇళ్ల నిర్మాణానికి స్థల వితరణకు ముందుకొచ్చిన వృద్ధురాలు నరిశెట్టి రాజమ్మ అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


పేదల కోసం ప్రభుత్వం నిర్మించే ఇళ్లకు స్థలం వితరణ చేసేందుకు సత్తెనపల్లికి చెందిన ఓ వృద్ధురాలు ముందుకొచ్చారు. తమ గ్రామంలోని 15 పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తే అందుకు తాను తన సొంత స్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, కమ్మవారిపాలెంనకు చెందిన నరిశెట్టి రాజమ్మ సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి వదర బాధితుల సహాయార్థం చెక్కు అందించేందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో ఇళ్లు లేని పేద కుటుంబాలు ఉన్నాయని, వారికి ప్రభుత్వం తరపున ఇళ్లు మంజూరు చేస్తే అందుకు అవసరమైన 2 లేదా 3 సెంట్ల చొప్పున స్థలం సమకూర్చుతానని తెలిపింది. త్వరలో గృహ నిర్మాణ పథకం ప్రారంభం అవుతుందని, ఆ సమయంలో అధికారులు సంప్రదిస్తారని సీఎం చంద్రబాబు ఆమెతో అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం ఇచ్చేందుకు ఉదారంగా ముందుకొచ్చిన రాజమ్మను సీఎం చంద్రబాబు అభినందించారు.

## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది: ప్రధాని మోదీ



గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది.

ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్-స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.



## పోలీసుల రక్తదానం

ప్రజాభూమి గాజువాక



పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా గాజువాక క్లబ్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.డీసీపీ-2 మేరీ ప్రశాంతి,ఏసీపి త్రినాధ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించేలా అందరూ నడుచుకోవాలని కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న కృషిని కొనియాడారు.కార్యక్రమంలో సిఐ పార్థసారథి,గాజువాక క్లబ్ అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విశాఖలో ఏవియేషన్ యూనివర్సిటీ, డేటాసెంటర్

ప్రజాభూమి గాజువాక:



ఏపీ ఆర్థిక రాజధాని విశాఖకు సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ, డేటా సెంటర్ రాబోతున్నాయని మంత్రిలోకేశ్ తెలిపారు. శాన్ఫ్రాన్సిస్కోలో పారిశ్రామిక వేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్పోర్ట్స్, పెట్రో కెమికల్స్,.గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా.సంస్థలు రాబోతున్నాయి. అమరావతిలో 5 బిలియన్‌డాలర్ల అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.

## సమస్యల పరిష్కారానికి గట్టి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం

- నవంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకే పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి
- పెన్షన్ల పంపిణీలో రాష్టస్థాయిలో జిల్లా టాప్-3లో నిలవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.


ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యల పరిష్కారానికి గట్టి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. సోమవారం గుంతకల్లు పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం, కోర్టు కేసులు, పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎక్కడికి వెళ్లినా తనకు ప్రజలు అర్జీలను ఇస్తున్నారని, వాటిని పరిష్కరించాలన్నారు. అర్జీలను విశ్లేషించగా, 2 అర్జీలు రకాల ఉన్నాయన్నారు. అందులో ఒకటి భూమి, రెవెన్యూ, సివిల్ సప్లయిస్, సర్వే శాఖల పరిధిలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఇందుకు సంబంధించి కలెక్టర్ ఏటిపి ఫాలోఅప్ తో ఒకటి, ఇంకొక ఎక్సెల్ షీట్ తయారుచేశామని, ఇలా రెండు షీట్స్ తయారు చేశామని, వాటిలో భూమి, రెవెన్యూ, సివిల్ సప్లయిస్, సర్వేకి సంబంధించి జాయింట్ కలెక్టర్ కి యాక్సెస్ ఇచ్చామని, జెసి దీనిని ఫాలోఅప్ చేస్తారన్నారు. ఇంకొకటి పెన్షన్, వితంతు పెన్షన్, రోడ్డు కావాలన్నా, ఇతర సబ్జెక్టులకు సంబంధించి ఇంకొక ఎక్సెల్ షీట్ ఉందని, దీన్ని జిల్లా అధికారులు, ఆర్డీవోలకు, డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ల జిమెయిల్ కి యాక్సిస్ ఇస్తామని, సమస్యలను పరిష్కరించి ఎక్సెల్ షీట్ లో అప్డేట్ ఇవ్వాలన్నారు. వాటికి సంబంధించి ఈ ఆఫీస్ ఫైల్ నంబర్ అందించాలన్నారు. అర్జీలు తెలుగు, ఇంగ్లీషులో వచ్చినా అధికారులు చదవాలని, సరైన అధికారికి అర్జీలను పంపిస్తున్నామన్నారు. నిజాయితీ లేని అర్జీలను ఫాలోఅప్ చేయడం లేదని, వాటిని పంపించడం లేదన్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజల విలువైన సమయాన్ని వృధా చేయరాదని, తహసిల్దార్ లు వారి దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకోసం ఒక గట్టి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) టీమ్ మరింత పెంచుతామని, ఫాలోఅప్ షీట్స్ కి డిప్యూటీ తహసిల్దార్ ఇన్చార్జిగా ఉంటారని, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయాల నుంచి ఒక్కొక్కరు ఇన్చార్జిగా ఉంటారన్నారు. కలెక్టరేట్లో ఒక టీం ఉండి ప్రతి ఒక్క అర్జీని ఫాలోఅప్ చేస్తారని, ప్రతి ఫాలోఅప్ పిటిషన్ పై రెఫరెన్స్ నెంబర్ రాయడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఒక్కొక్క అర్జీని ర్యాపర్ గా పెట్టుకొని, అధికారులు ఇచ్చిన జవాబు ఏంటి అనేదానిపై ఒక ఫైల్ లాగా మెయింటైన్ చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీల ఫాలోఅప్ చేయడంతో పాటు ఎలాంటి జవాబు ఇచ్చారనే దానిపై కూడా డిప్యూటీ తహసిల్దార్ ఫాలోఅప్ చేస్తారన్నారు. ప్రతి ఒక్క సర్వే నంబర్ కి ఒక ఈ ఫైల్ ఉండాలన్నారు. ప్రతి సర్వే నెంబర్ పై డాక్యుమెంటేషన్ పెట్టాలని, ఇది చాలా సీరియస్ గా చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకి సంబంధించి ప్రత్యేకంగా ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, ఆ ఫోన్ నెంబర్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అర్జీలలో నిజాయితీ లేకపోతే నిజాయితీ లేదని చెబుతూ వాటిని క్లోజ్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీలకు సరైన పరిష్కారం చూపించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో అర్జీదారుల్లో సంతృప్తి రాకపోతే సంతృప్తికర సమాధానాన్ని ఇవ్వలేని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.ఆయా శాఖల పరిధిలో రోజుకొక కోర్టు కేసును పరిష్కరించాలన్నారు. జిల్లాలో 792 కోర్టు కేసులు పెండింగ్ ఉన్నాయని, తహసిల్దార్లు రోజుకు ఒక కోర్టు కేసును ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించాలన్నారు. కలెక్టరేట్లో లీగల్ సెల్ ఏర్పాటు చేయాలని, కోర్టు కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఒక ఉద్యోగికి ఒక ఈ ఫైల్ కేటాయించాలని, కేసులను విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ పరిధిలో కేసులు మళ్లీ రావడం జరుగుతుందని, అలా జరగకుండా చూసుకోవాలన్నారు. మండల కేంద్రానికి వస్తున్న పేదవారితో అధికారులు మాట్లాడాలని, వారి సమస్యలు పరిష్కరించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలో ఉన్న 121 జిల్లా అధికారులు గుంతకల్లు డివిజన్లో ఉన్న వారి కార్యాలయాలను, శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేయాలన్నారు. మెగా టీచర్స్ మీటింగ్ గురించి అందరికీ తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ నవంబర్ 1వ తేదీన ఉదయం 6 గంటలకే మొదలు కావాలన్నారు. పెన్షన్ల పంపిణీలో రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా టాప్ – 3లో ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## త్రాగునీరు అనుకొని పార్మాలిన్ మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాభూమి,మడకశిర



గుడిబండ మండల పరిధిలోని బి.టి.పల్లి గ్రామానికి చెందిన వక్కలిగ కులానికి చెందిన రంగధామప్ప( 68) తిమ్మప్ప అను అతను ఈ సోమవారం ఉదయం 9.00 గంటల సమయంలో వారి పొలములో ఉన్న మల్బరి షెడ్ ను శుభ్రం చేస్తుండగా అతనికి ఆ సమయంలో నీళ్ళ దప్పిక అవ్వడంతో అనుకోకుండా శుభ్రం చేయడానికి ఉంచిన నీళ్ళ బాటిల్ లాంటి పార్మాలిన్ మందును తాగడంతో కడుపులో మంట,కళ్ళు తిరగడంతో అతని బంధువులు చికిత్స కొరకు గుడిబండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం మడకశిర కు తరలించారు. అప్పటికే మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇతనికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు అంతా బెంగళూరు సిటి యందు చిన్నపాటి ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుంటున్నట్లు కుటుంబీకులు తెలిపారు. రంగ దామప్ప బార్య శాంతమ్మ, ఫిర్యాదు మేరకు గుడిబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టండి- నిర్దేశ గడువులోగా సరైన పరిష్కారం చూపండి.

**- అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి, నిర్దేశ గడువులోగా సరైన పరిష్కారం చూపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని.. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి అర్జీల పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు. ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారానికి సంబంధించిన పురోగతిపై ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 157 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-60, పోలీస్-20, ఎంఏయూడీ-23, పంచాయతీరాజ్-10, ఆరోగ్యం-8, విద్య-5, ఎక్సైజ్-3, ఉపాధి-3, డీఆర్‌డీఏ-2, ఇరిగేషన్-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, ఆర్ అండ్ బీ-2, మైన్స్ అండ్ జియాలజీ-2, వ్యవసాయం-1, ఐసీడీఎస్-1, ఉద్యాన-1, మైనారిటీ సంక్షేమం-1, మార్కెటింగ్-1, ఏపీసీపీడీసీఎల్-1, హౌసింగ్-1, డ్వామా-1, ఎండోమెంట్స్-1, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, కాలుష్యం-1, సహకార-1, ఆహార తనిఖీలు-1, పౌర సరఫరాలు-1, బ్యాంకు సంబంధిత-1 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై ఏటా లక్ష ఉద్యోగాలు**
**సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా**
**నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ**
**యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు**
**ప్రైవేట్ సెక్టార్ లో ఈ ఏడాదిలో 2.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు..**
**'సృజనాత్మకత, భవిష్యత్ నైపుణ్యాలపై వర్క్ షాప్‌లో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి**

ఒప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతం చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని సొసైటీ ఫర్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీడాప్) చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. సోమవారం విజయవాడ సీడాప్ కార్యాలయంలో సృజనాత్మకత భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించిన వర్క్ షాపులో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే 6 కొత్త పారిశ్రామిక విధానాలను ప్రకటించారని.. అవన్నీ పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంత్రి మోడీ విజన్ అయిన వికసిత్ భారత్ 2047, ఆత్మనిర్భర్ భారత్‌కు..మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శికతతో రూపొందించిన విజన్ మన తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ నైపుణ్యాలు కలిగిన యువతకు గమ్యస్థానంగా మార్చాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ పేరుతో నైపుణ్య గణన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఇది మన ప్రజల నైపుణ్యాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమని, దేశానికి కూడా ఒక మార్గదర్శకం కానుందన్నారు. మరోవైపు సీడాప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 1.36 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చామని, వీరిలో 1.04 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. సీఎం చంద్రబాబు లక్ష్యమైన వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అనుగుణంగా.. ఇక నుంచి ఏడాదికి లక్ష ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలు ఇచ్చే ఎంట్రప్రెన్యూర్లను కూడా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని దీపక్ రెడ్డి తెలిపారు. సీడాప్ సంస్థ ప్రస్తుతం డీడీయూజీకేవై కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో మరో 12 శిక్షణా కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య శిక్షణకి వన్ స్టాప్ సెంటర్ గా మారబోతోందన్నారు. మా లక్ష్యాలు సమర్థవంతంగా ముందుకు సాగడానికి సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు, పరిశ్రమ భాగస్వాములతో, శిక్షణ భాగస్వాములతో సంప్రదింపులు జరిపి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని భావిస్తున్నామని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. అంతేకాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) లను ఏర్పాటు చేయాలని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ఎస్సీ)లను కూడా ఆహ్వానించామని.. స్థానిక పరిశ్రమలు, కమ్యూనిటీలకు మద్దతు ఇచ్చేందుకు కొత్త క్లస్టర్ నమూనాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను తగ్గించడానికి వీలవుతుందన్నారు. సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి అంతర్జాతీయస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపైనా చురుగ్గా పనిచేస్తున్నామన్నారు. నైపుణ్య శిక్షణలో ఆచరణాత్మకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 'భారతదేశానికే నైపుణ్య రాజధాని'గా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ, ఏపీటీడీసీ, లిడ్ క్యాప్, మారిటైమ్ బోర్డు వంటి ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో కూడా సమావేశమై అందరి లక్ష్యమైన స్కిల్ ఏపీ దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నామని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఈ వర్క్ షాపులో సీడాప్ సిఇఓ ఎన్ కె వి. శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్, 22 సంస్థలు మరియు పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఆర్‌బీఐ90 క్విజ్ రాష్ట్రస్థాయి పోటీలు

**- రాష్ట్రస్థాయి విజేతగా ఐఐపీఈ-విశాఖపట్నం బృందం**
**- ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) స్థాపించి 90 ఏళ్లు అయిన సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్‌బీఐ90 జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతంగా ముగిసినట్లు ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సెప్టెంబర్ 19-21 వరకు ఆన్‌లైన్ ఆధారంగా జరిగిన ప్రాథమిక క్విజ్‌పోటీలో ఉత్తమ ప్రతిభకనబరిచిన అండర్ గ్యాడ్యుయేట్ విద్యార్థుల బృందాలకు సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 83 బృందాలకు చెందిన 166 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. ఈ పోటీల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ-విశాఖపట్నం)కి చెందిన కృతజ్ఞ శర్మ, ఉజ్వల్ నారాయణ్ బృందం విజేతగా నిలిచిందని.. అదే విధంగా స్పేసెస్ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (కర్నూలు) తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మొదటిస్థానంలో నిలిచిన బృందానికి రూ. 2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బృందానికి రూ. 1.5 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచిన వారు రూ. లక్ష గెలుపొందగా వారికి మెగా చెక్‌లు అందజేసినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన బృందం జోనల్ రౌండ్‌లో పోటీపడుతుందని.. జోనల్ రౌండ్ పోటీలు ఈ ఏడాది నవంబర్ 21-డిసెంబర్ 4 మధ్య జరుగుతాయని, అదే విధంగా జాతీయస్థాయిలో ఫైనల్ పోటీలు డిసెంబర్‌లో ముంబయిలో జరగనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఎఫ్ఐడీడీ జీఎం మహేన, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అన్ని జిల్లాల ఎల్‌డీఎంలు పాల్గొన్నారు.

## ప్రజలకు భద్రత, రక్షణతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**
**పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదానం చేసిన పలువురు పోలీసు అధికారులు, విద్యార్థులు**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





ప్రజలకు భద్రత కల్పించడం, రక్షించడంతో పాటు ప్రాణాలను నిలబెట్టడం మా కర్తవ్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో పలువురు పోలీసు అధికారులు, విద్యార్థులు రక్తదానం చేశారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాళ్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ మాట్లాడారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు రక్తదాన శిబిరం నిర్వహించామన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు, వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ అక్టోబర్ 21 నుండీ 31 వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవారు చేపట్టామన్నారు. ఇప్పటికే పోలీసుల దైనందిన సేవలలో భాగంగా వినియోగించే ఆయుధాలు, పరికరాలను ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన చేశామన్నారు. రక్తదాన కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు నిర్వహించామన్నారు. రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం పాత్ర కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు. ఈనేపథ్యంలో రక్తదానం చేయడం పై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 162 మంది రక్తదానం చేశారు. వీరిలో సి.ఐ లు ధరణి కిశోర్, క్రాంతికుమార్, శ్రీకాంత్ , కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్ , ఆర్ ఐ రెడ్డెప్ప లు రక్తదానం చేశారు. అంతేకాకుండా... సివిల్, ఏ.ఆర్ , స్పెషల్ పార్టీ మరియు హెూంగార్డులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిశోర్, డాక్టర్ రామస్వామి, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్, శాంతిలాల్, శేఖర్, రఘుప్రసాద్, హరినాథ్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఎస్సైలు వెంకట కృష్ణ, శ్రీనివాసులు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్, వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**విధి నిర్వహణలో మృతి చెందిన పోలీసు, హెూంగార్డుల కుటుంబాలకు సాయం**

గడచిన ఏడాది కాలంలో... విధి నిర్వహణలో మృతి చెందిన 11 మంది పోలీసులు, హెూంగార్డుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా రూ. 2.30 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. వీరిలో 8 మంది పోలీసు కుటుంబాలు ముగ్గురు హెూంగార్డుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎక్సైజ్, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

ప్రజాభూమి, ఏలూరు



సోమవారం ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎక్సైజ్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సీఐలతో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో భాగంగా మానవ హక్కుల పరిరక్షణ, శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారుల పాత్ర చాలా కీలకమైనదని ఈ తరుణంలో ప్రతి ఒక్క పోలీస్ అధికారి ప్రజాలకి అందుబాటులో ఉండి వారి యొక్క పరిరక్షణ, సమాజంలో దోపిడీల నియంత్రించే విధంగా నిష్పాక్షపాత ధోరణితో పోలీసులు వ్యవహరించాలని ఎమ్మెల్యే అదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా బెల్ట్ షాప్ (మద్యం దుకాణలు) నిర్వహణ, MRP రేట్ల కంటే ఎక్కువకు మద్యాన్ని విక్రయించటం వంటి వాటికి పాల్పడేవారు ఎంతటి వారైనా సరే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ మరి పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

అనంతరం ఎమ్మెల్యే ధర్మరాజు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల మేలు కోరి, వారి ఆకాంక్షలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పారదర్శకంగా చేస్తున్న పరిపాలనలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు కూడా భాగస్వాములు అవ్వాలని అందుకు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా అధికారులకి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గణపవరం పోలీస్ సుభష్, భీమడోలు పోలీస్ జాన్ విల్సన్ మరియు తాడేపల్లి గూడెం ఎక్సైజ్ కళ్యాణ్ చక్రవర్తి, భీమడోలు ఎక్సైజ్ సత్య నారాయణ పాల్గొన్నారు.

## పోడు భూముల పోరాటంలో ప్రధాన భూమిక సిపిఐ దే.

ప్రజాభూమి, బుట్టాయిగూడెం



పోడు భూముల పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన భూమిక పోషించిందని పోలవరం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. మండలంలోని కండ్రికగూడెంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఉయికే చంద్రన్న అధ్యక్షతన సీపీఐ శాఖ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దారయ్య మాట్లాడుతూ దేశంలో పేదల పక్షాన నిలిచి పోరాటాలు చేసిన జెండా ఏదైనా ఉందంటే, అది ఒక్క ఎర్రజెండాయేనని తెలిపారు. అనేక సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేసిన చరిత్ర సీపీఐకు ఉందని, మతతత్వ పార్టీలు రాజ్యమేలుతున్న ఈ సమయంలో సీపీఐ మరింత పటిష్టంగా ఉండాలంటే పార్టీ విధానాల పట్ల ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని డిసెంబర్ 26 న ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. చోడెం దుర్గ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయవలసిన బాధ్యత ఎర్రజెండా మీద ఉందని, దీనికి ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బేతికిషోర్, తెల్లం మునేశ్వరరావు, గిరిజన సమైక్య సంఘ సభ్యులు నాగేశ్వరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీలో చేరిన 30 మంది కార్ డ్రైవర్లు


ప్రజాభూమి, వేలేరుపాడు



మండల కేంద్రమైన వేలేరు పాడు సిపిఐ కార్యా లయంలో ఏఐటీ యూసీ మండల కార్య దర్శి కారం దారయ్య అధ్యక్ష తన ఆల్ ఇన్ వన్ కారు డ్రైవర్స్ అసిసోసియన్ సమావేశం ఆదివారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బుచ్చిబాబు సమక్షం లో 30 మంది కార్ డ్రైవర్లు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ, ఏఐటియుసిలోకి నూతన సభ్యులు రావటం ఎంతో సంతోషించ్చదగ్గవిషయం అన్నారు. మీ సంఘానికి జిల్లా నాయకత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆల్ఇన్వన్కారు డ్రైవర్స్ అసిసోసియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల సూరిబాబు, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ హుస్సేన్ ఖాన్, కార్యదర్శిగా తొర్లకుంట హనుమంతరావు, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ జాకీర్ ఖాన్, కోశాధికారిగా వంగపండు రాంబాబు, కమిటీ సభ్యులుగా నిమ్మగడ్డ వెంకటేష్, తెల్లం శ్రీను, వీరితోపాటు 30 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, మండల కార్యదర్శి బాడిశ రాము తదితరులు పాల్గొన్నారు.

## కోతులు గుట్టలో విజయవంతమైన వేస్కులర్ వైద్య శిబిరం

పెన్ పోరాటం
కూనవరం.



హైదరాబాదుకు చెందిన వేస్కులర్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కోతులు గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో సుమారు 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వేస్కులర్ ఆపరేషన్లు అవసరమైన 65 మందిని ఈ వైద్య శిబిరంలో గుర్తించడం జరిగింది. వీరందరికీ హైదరాబాదులో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని వేస్కులర్ కేర్ సెంటర్ హాస్పిటల్ మేనేజర్ కుమార్ తెలిపారు. వేస్కులర్ కేర్ సెంటర్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వేస్కులర్ సర్జన్ లు డాక్టర్ సోమాచారి డాక్టర్ స్వాతి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం సూపరింటెండెంట్ డాక్టర్ కే మహేష్ బాబు, కూ టూరు హెల్త్ సూపర్వైజర్ డి శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



దీపావళి బాణాసంచ దుకాణం దారులు నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటపాక సిఐ ఎం కన్నప్ప రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటపాక పోలీస్ సర్కిల్ పరిధిలో లైసెన్సు కల్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చేయాలని, అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

## ఏజెన్సీ వాసుల రైలు కల నెరవేరబోతుందా! ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైలు మార్గం!

### ఈ రూట్‌లోనే ఫిక్స్, వారికి 60 ఏళ్ల కల!

ప్రజాభూమి ప్రతినిధి , ఏలూరు




ఏపీలో రైల్వే ప్రాజెక్టులపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ మేరకు భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కబోతోంది. కొవ్వూరు-భద్రాచలం రోడ్డు స్టేషన్ల మధ్య రైలు మార్గం అభివృద్ధి చేస్తే రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయుక్తంగా ఉంటుందని గతంలోనే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కూటమి నేతలు కోరారు. రూ.923.23 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం రోడ్డు-కొవ్వూరు మధ్య కొత్త రైలు మార్గం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖ 2012లో అంగీకరించాయి. కానీ ఆ తర్వాత ఆ దిశగా అడుగులు పడలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పర్వతరగ అడుగులు పడుతున్నాయి. మళ్లీ ఇప్పుడు కసరత్తు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులన్నీ ఒక్కొక్కటిగా పట్టాలెక్కుతున్నాయి. కేంద్రం సహకారంతో వరుసగా నిధులు విడుదలవుతుండటంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు భూ సేకరణపై ఫోకస్ పెట్టారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు ప్రారంభమవుతున్నాయి. తాజాగా గత 60 ఏళ్లుగా కేవలం పేపర్లకు మాత్రమే పరిమితమైన కొవ్వూరు - భద్రాచలం రోడ్డు రైల్వే లైను పట్టాలెక్కబోతోంది. ఈ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించా భూసేకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కు తుందని భావిస్తున్నారు. కొవ్వూరు-భద్రాచలం రోడ్డు రైల్వే లైను నిర్మాణం జరిగితే.. జిల్లాలోని మెట్ట మండలాలకు రైలు ప్రయాణం దగ్గరవుతుందంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా ఈ రైలు మార్గం నిర్మాణం ఉంటుందని ఒక వాదన చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రైల్వే మార్గాన్ని తల్లాడ - దేవరపల్లి హైవేకు అనుసం ధానంగా లైను వెళ్లేలా ఉండాలని కోరుతోంది. ఈ లైను గ్రీన్‌ఫీల్డ్ హైవే వైపు అయితే చింతలపూడి, టి.నరసాపురం మండలాలకు రైలు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. మిగిలిన జంగారెడ్డి గూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం మండలా లకు ఏ వైపు నుంచి లైను నిర్మించినా రైలు మార్గంగతంలో ఈ లైనును భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వేస్టేషన్ నుంచి కొవ్వూరు వరకు నిర్మించాలనే ప్రతిపాదనలు చేశారు. ప్రస్తుతం కొత్తగూడెం నుంచి సత్తుపల్లి వరకు సింగరేణి, దక్షిణ మధ్యరైల్వేలు కలిసి లైను నిర్మాణం పూర్తిచేశాయి. అలాగే సత్తుపల్లి నుంచి కొత్తగూడేనికి ఈ లైను ద్వారా బొగ్గు రవాణా నడుస్తోంది. అందుకే ఈ కొత్త రైలు మార్గాన్ని సత్తుపల్లి నుంచి చింతలపూడి, టి.నర్సాపురం, జంగారెడ్డి గూడెం, కొయ్యల గూడెం మండలాల మీదుగా కొవ్వూరుకు వేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పుష్కు లంగా బొగ్గు నిల్వలు ఉన్నాయని నివేదికను అందించాయి. అయితే తెలంగాణ ప్రతిపాదనల ప్రకారం చూస్తే సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యల గూడెం మండలాల మీదుగా లైను ఉంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఇప్పుడున్న విజయవాడ లైనుకు ప్రత్యామ్నాయంగా, దగ్గర లైను కోసం రైల్వేశాఖ ప్లాన్ చేస్తున్న సమయంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా నిర్మాణం జరిగే సూచనలు ఉన్నాయంటున్నారు. ఈ రైలు మార్గం ద్వారా హైదరాబాద్ - విశాఖల మధ్య 90 కి.మీ.దూరం తగ్గే అవకాశం ఉందంటున్నారు. భద్రాచలం రోడ్డు-కొవ్వూరు కొత్త రైల్వే లైను ఎటు నిర్మించినా, జిల్లా మీదుగా వెళ్లడం తప్పనిసరి. ఏది ఏమైనా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మరో రైల్వేలైను ఏర్పడటం ఖాయం అనే టాక్ వినిపిస్తోంది. అదే జరిగితే ఈ ప్రాంతవాసుల 60 ఏళ్ల కల నెరవేరినట్లే. త్వరలోనే ఈ కొత్త మార్గంపై పూర్తిగా క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. రైల్వే లైన్ కోసం యావన్మంది ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## ఎన్ఏడి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేయినుంది

**నేవీ యుద్ధ సామాగ్రి డిపో ఏర్పాటుకు గ్రామసభ.**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారదిగా శాసనసభ్యులు**

**ఏజెన్సీ ప్రాంతంలో యువతకు బంగారు భవిష్యత్తు**

ప్రజాభూమి, జీలుగుమిల్లి






ఏజెన్సీ ప్రాంతంలో యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని అందుకని ఈ ప్రాంతంలో నిర్మాణాలు చేపడుతున్నారని మీ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు బాలరాజు ట్రాకర్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. జిలుగుమిల్లి మండలం వంకవారిగుడం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కుంజా పార్వతి అధ్యక్షతన మరియు తహసిల్దార్ వారి ఆధ్వర్యంలో నేవీ - ఎం యు నేషన్ ప్రాజెక్ట్ స్టోరేజ్ ఏర్పాటు చేయుటకు గాను భూసేకరణ నిమిత్తం గురించి ఏలూరు కలెక్టర్ వారి ఉత్తర్వులు ప్రకారంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. శాసనసభ్యులు, చైర్మన్ మాట్లాడుతూ ఈ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో వాయు కాలుష్యం గాని శబ్ద కాలుష్యం గాని ఏర్పడినట్లయితే వాటిని తక్షణమే రద్దు చేయడానికి కోసం మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. అదేగాక భూములు కోల్పోయిన వారికి నష్టపరహారాలు కూడా అందిస్తారని వారన్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో ఇది నిర్మాణం చేయడం వల్ల ఈ ప్రాంతం యుద్ధప్రాతిపదిగిన అభివృద్ధి జరుగుతుందని వారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఏలూరు పార్లమెంటు సభ్యులు వారి నిర్ణయం ప్రకారం ఏ విధంగా చేయాలో ముందుకు సాగుతారని వారన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఏ విధమైన నష్టం జరిగినా మేము ప్రజాప్రతినిధులుగా మీకు అండగా ఉంటామని సభలో హామీ ఇచ్చారు. మీకు ఏ విధమైన అసహ్యకరం ఉందో మీరు రాత పూర్వకంగా తెలియ పరచినట్లయితే మేము రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి నివేదికల అందించే చేస్తామని వారన్నారు. అన్ని పార్టీలు సంయుక్తంగా ఒక నిర్ణయం తీసుకొని ప్రాంతా భివృద్ధికి సహకరించాలని వారి కోరారు. రానున్న తరాలు వారికోసం బాటలు వేసుకోవలసిన అవసరం మన పైన ఎంతైనా ఉందని వారన్నారు. గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలే తుది నిర్ణయాలు అవుతాయని అందుకు అనుగుణంగా మీ మీ సమస్యలను రాతపూర్వకంగా ఇవ్వాలని వారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ ఆసియాలను కొనసాగిద్దాం: కెచ్చేల రంగారెడ్డి

ప్రజాభూమి, వేలేరుపాడు




కామ్రేడ్ లెనిన్ ఆసియాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి కెచ్చే ల రంగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారంలెనిన్ శత వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలం లోని కోయమాదారంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, బాసిన సత్యనారాయణ ల అధ్యక్ష తన 300 మందితో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ కేచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ, రష్యా దేశంలో కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసి, సోషలిస్టు వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత కామ్రేడ్ లేనినకి దక్కుతుందని , కామ్రేడ్ లెనిన్ ఆశయాలను మునుముందుకు తీసుకుపోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, రష్యా మార్గంలోని లెనిన్ బాటలో భారతదేశంలో విప్లవం విజయవంతం అవుతుందని, దేశంలో ఉన్న కార్మిక వర్గం పోరాటాల ద్వారానే పెట్టుబడిదారీ వర్గం కూలిపోతుందని, ఈ పోరాటాలలో కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గడ్డల ముత్యాలరావు, డివిజన్ నాయకులు కరటం వీరస్వామి, ముత్యాలరావు, కంగాల కల్లయ్య, కారం సత్యవతి ,మడకం మల్లేష్, సోయం చందర్రావు, మేడేపల్లి సర్పంచ్ కట్ట%శీ% రాంబాబు, మేడేపల్లి ఎంపీటీసీ తుర్రం తమ్మయ్య, నాల్లవరం సర్పంచ్ రత్తమ్మ, నాల్లవరం సర్పంచ్ మడివి రంగమ్మ, తిర్లాపురం సర్పంచ్ సోడే విజయ, ఎస్కే మున్ని, అరుణోదయ కళాకారులు కారం భాస్కర్, ప్రకాష్, రవ్వ వెంకటేష్, గొప్ప ధర్మయ్య, కుర్రి కృష్ణ పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 3 పై స్పష్టత ఇవ్వకుంటే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మెగా డి ఎస్ సి లో జీవో నెంబర్ 3 పై స్పష్టత ఇవ్వకుంటే భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతామని, ఆదివాసి నిరుద్యోగ జే ఏ సి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం, ఏజెన్సీ డీఎస్సీ నిర్వహణ కోసం, మెగా డీఎస్సీ లో ఏజెన్సీ పోస్టుల పై స్పష్టత కోసం, సోమవారం విఆర్ పురం మండలం తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆదివాసి నిరుద్యోగ జేఏసీ తరఫున ధర్నా కార్యక్రమం నిర్వహించి, అనంతరం పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సరస్వతి కి అందించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్ష్మణరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పాయం లక్ష్మణరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చదువుకుంటున్న యువతీ యువకులకు జీవో నెంబర్ 3 అనేది ఒక వరం లాంటిదని, దానిని సుప్రీంకోర్టు ది.20-02-2020 రద్దుచేసి గిరిజన ప్రాంతంలో చదువుకుంటున్న యువతీ యువకులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు అరకు బహిరంగ సభలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3ని పునరుద్ధరణ చేసి చట్టబద్ధత కల్పించాలని, తరువాతనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేకపోతే గిరిజన ప్రాంతంలో చదువుకున్న యువతీ యువకులకు తీవ్ర నష్టం జరుగుతుందని, అలా జరితే గిరిజన ప్రాంత విద్యార్థులనంతా ఏకం చేసి భవిష్యత్ పోరాటాలకు పిలుపునిస్తామని, ఓడ ఎక్కి ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్యగా ఓడ దిగిన తర్వాత బోడి మల్లయ్య గా వ్యవహరించడం సరికాదని, ఆదివాసి నిరుద్యోగుల పట్ల ప్రేమే ఉంటే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేసి ఏజెన్సీ ప్రాంతంలో 100కు 100% ఉద్యోగాలు ఆదివాసీ నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని తెలియజేశారు. జనరల్ రిజర్వేషన్లులో ఆదివాసులకు కేవలం 6% రిజర్వేషన్ మాత్రమే వర్తిస్తుందని, ఇదే ఏజెన్సీ ప్రాంతంలో ఈడబ్ల్యూఎస్ కి 10 శాతం రిజర్వేషన్ కల్పించి, గిరిజనులకు 6% కల్పించడం హాస్యాస్పదమన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని లేకపోతే ఆదివాసి సమాజమంతా పోరాటాలు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు పులి అశోక్, సోడే చందు, ముత్యాల రెడ్డి, గౌతమ్, విశ్వంత్ ,దుర్గాప్రసాద్, చంటి, కవిత, లక్ష్మి, చిట్టి, వెంకట్, జై రాజు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

**- ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ హుఎంప్లాయిస్ అసోసియేషన్, డిమాండ్**



ప్రజాభూమి ,వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మరి గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సున్నం శ్రీరాముల దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కమ్మరిగూడెం మేడిపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశాలలో శ్రీరాముల దొర ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారే ముంపు మండలాల్లోని గిరిజనులంతా తమ తమ పిల్లల భవిష్యత్తు కోసం పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ విధమైన డిమాండ్లను ప్రభుత్వాల ద్వారా సాధించుకునేందుకు ఈనెల 30వ తేదీన జరగనున్న ధర్నాలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఏఎన్ఎం లు, స్టాఫ్ నర్సులు, ఎమ్మెల్ హెచ్ పీ ఎస్ లు పాల్గొన్నారు.

### సోలార్ విద్యుత్ కనెక్షన్ కొరకు పేరు నమోదు చేసుకోండి

ప్రజాభూమి, వి.ఆర్.పురం

విఆర్ పురం, కూనవరం రెండు మండలాల విద్యుత్ గృహ వినియోగదారులు సోలార్ విద్యుత్ కనెక్షన్ కొరకు పేరు నమోదు చేసుకోవాలని, ఏపిఈపిడిసిఎల్ జేఈ జి రాజు కపూర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూనవరం వి ఆర్ పురం మండలాల్లో డాబా (స్లాబ్ )ఇల్లు కలిగి ఉన్న వినియోగదారులు, మీ యొక్క ఇంటి కొలత స్క్వేర్ ఫీట్ లలో కొలిచి, మీ ఇంటి విద్యుత్ బిల్లు, ఆధార్ కార్డ్ తీసుకొని భీమవరం కరెంటు ఆఫీస్ కి వచ్చి మీ పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ యొక్క సోలార్ విద్యుత్ స్కీం అన్ని కులముల వారికి వర్తిస్తుందనీ, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేకుల ఇల్లు, గడ్డి ఇల్లు, తాటాకు ఇల్లు ఉన్న వినియోగదారులకి ఈ స్కీం వర్తించదు, కావున డాబా ఇల్లు కలిగిన గృహవినియోగానికి మాత్రమే అర్హులనీ పేర్కొన్నారు.



## వైకాపా పెట్టే బేడా సర్దుకోవల్సిందే
### జగన్ దాష్టికాలపై యనమల ఫైర్



ప్రజా భూమి తుని

వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు నిప్పులు చెరిగారు.తుని మండలం తేట గుంటలోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన యనమల..జగన్ దాష్టీకాలు పరాకాష్టకు చేరుకున్నాయని ఆరోపించారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకున్న జగన్ తన చెల్లెలకు కుటుంబపరంగా ఇవ్వాల్సిన ఆస్తులు ఇవ్వకుండా రంకేలేస్తున్నారని ఆయన మండిపడ్డారు.కూడగట్టుకున్న ఆస్తుల కోసమే కుటుంబ కలహాలు రేపిన జగన్ ప్రజలకు మేలు చేస్తారంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు.నిండా అవినీతి రొంపిలో కూరుకుని పోయిన జగన్మోహన్ రెడ్డి డబ్బు కోసం తల్లీ,చెళ్ళెలను కూడ దూరం పెట్టారని, నిజంగా డబ్బుపై యావ లేకుంటే జగన్ తన అక్రమ సంపాదనను ప్రజలకు పంచి పెట్టాలని యనమల డిమాండ్ చేసారు జగన్ కుటుంబానికి విజయిసాయిరెడ్డి శకుని పాత్ర పోషిస్తున్నాని రామకృష్ణుడు ఆరోపించారు.ఇన్ని అకృత్యాలకు పాల్పడిన జగన్ ఈ సమాజానికి అవసరమా అని ఆయన ప్రశ్నించారు.జగన్ కు వేల కోట్ల ఆస్థులు ఎలావచ్చాయో ప్రజలందరికీ తెలుస్తన్నారు.వైకాపా ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను అట్టడుగు స్థాయికి దిగజార్చాని ఆరోపించిన ఆయన వైకాపా కు భయపడి పక్క రాష్ట్రాలకు వెళ్ళిన పెట్టుబడిదారులు కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఏర్పరచుకుని పారిశ్రామిక వేత్తలతో రాష్ట్రానికి వస్తున్నారన్నారు.తెలుగుదేశంపార్టీసిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న పార్టీ అని పేర్కొన్న యనమల అధికారం ఉంటే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆర్థిక స్వావలంబన కు కృషి చేసిందని.విపక్షంలో ఉన్నా ప్రజాసమస్యలపై పోరాడిందన్నారు

## కార్యకర్తల సంక్షేమానికి తెదేపా పెద్దపీట వేస్తుంది : పొలం చిన్న



ప్రజా భూమి శంఖవరం :

కార్యకర్తల సంక్షేమానికి తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడు పెద్ద పేట వేస్తుందని ఆపదలో ఉన్న కార్య కర్తల కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించ బడుతుందని టిడిపి సీనియర్ నేత పొలం చిన్న పేర్కొన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశానుసారం పొలం చిన్న ఆధ్వర్యంలో సోమవారం మండపం గ్రామం లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో చిన్న మాట్లాడుతూ తెదేపా నాడు, నేడు ఎల్లప్పుడూ కార్యకర్తలే బలమని, కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకునేందుకు పార్టీ సభ్యత్వ నమోదు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, 100 రూ చెల్లిస్తేపార్టీ సభ్యత్వం తో పాటు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా అమలు కానున్నదని పేర్కొన్నారు.

## కొలువుదీరిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం
### ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులగా దాకారపు కృష్ణ,తుమ్మల సుబ్బు



ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్లో సోమ వారం అట్టహసంగా నిర్వహిం చారు. ఇటీవల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో అధ్యక్షుడిగా దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా తుమ్మల సుబ్బు గౌరవ అధ్యక్షులుగా మానూరి గంగరాజు,ఎండి అధికార్,సివిఆర్ వాసు,ఉపాధ్యక్షులుగా ఎస్.మల్లిఖార్జునరావు,గునపర్తి అపురూప్,కోశాధికారిగా నక్కా నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శిగా సామన గణేష్,కార్యవర్గ సభ్యులుగా దాడిశెట్టి వీరబాబు, బోడసింగి నానాజీ,షేక్ సలీం,కీర్తి వివేక్, దాసరి కృపానందం,యనమల జ్యోతిబాబు, బూతుకూరి బాలకృష్ణ,తిరునగరి కృష్ణ,సోరపురెడ్డి పెద్ద, చంద్రాడ నాగేంద్రలని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు అభినందించారు.జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు సన్మానిం చారు. అనంతరం సమావేశంలో జర్నలిస్ట్ సంక్షేమం, అభివృద్ధి, విధి విధానాల రూపకల్పనపై సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, ఏలే శ్వరం, శంఖవరం, రౌతులపూడి, కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్



ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి జనసేన నాయకులు,సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గజనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు రేవూరి శ్రీను, దేవరెడ్డి సీత,గంధం చంద్రమ్మ,గంధం శ్రీను,గంధం వెంకన్న,పంచాయతీ కార్యదర్శి,గోకేడ ప్రసాద్, కోలమూరి బుజ్జి,గోకేడ రమణ, బచ్చల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలుపు ఎమ్మెల్యే నెహ్రూ విజయంగా భావించండి
### కూటమి నాయకులకు పిలుపునిచ్చిన జ్యోతుల నవీన్ కుమార్



ప్రజా భూమి జగ్గంపేట

ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూటమి నాయకులను కోరిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్. సోమవారం నాడు కిర్లంపూడి మండలంలో గల రామచంద్రపురం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జ్యోతుల నవీన్ . ఈ సమావేశంలో నాయకులతో,కార్యకర్తలతోనూ అయన ముచ్చటించారు. నవీన్ చేతుల మీదుగా టిడిపి సభ్యత్వాలు పలువరికి అందించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బలపర్చడం జరిగిందని,జిల్లాలో అందరూ పెద్దలతో చర్చించి నెహ్రూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాజశేఖర్ గెలుపు నెహ్రూ గెలుపేనని అందుకుగాను ప్రతి ఒక్కరు కష్టించి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని నాయకులకు నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుకపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి, నియోజవర్గ,మండల,గ్రామ స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## చెందుర్తి జాతీయ రహదారిపై అక్రమ ఐరన్ వ్యాపారం -చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాభూమి, గొల్లప్రోలు





అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ రహదారిని అడ్డాగా చేసుకుని అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. నిత్యం లక్షలాది రూపాయల అక్రమ కార్యకలాపాలు సాగుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. గొల్లప్రోలు మండల పరిధి చెందుర్తి శివారు 16 నెంబర్ జాతీయ రహదారిపై కొంతమంది అక్రమార్కులు గడిచిన కొంతకాలంగా ఐరన్ చోరీకి పాల్పడుతున్నారు. జాతీయ రహదారి పక్కనే గల పంట పొలాలు,పుంత మార్గాలను అడ్డాగా చేసుకుని ఈ అక్రమ వ్యాపారానికి తెర లేపారు. లారీలు,కంటైనర్ లు తదితర వాహనాల్లో రవాణా అవుతున్న ఐరన్ ను(కట్టడాలకు వినియోగించే ఇనుప ఊచలు) ఆయా వాహనాల డ్రైవర్లను ప్రలోభ పెట్టడం ద్వారా అక్రమార్కులు పెద్ద ఎత్తున ఐరన్ ను చోరీ చేస్తున్నారు.మార్గ మధ్యలో జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేసుకున్న అడ్డాల వద్ద లారీలను నిలిపి వివిధ ఇండస్ట్రీస్ కు ఎగుమతి అవుతున్న ఇనప ఊచలు, టన్నుల కొలది ఇతర ఐరన్ సామాగ్రిని వాహనాల నుండి దింపి చోరీలకు పాల్పడుతున్నారు. అక్రమార్కులు నిత్యం వారు ఏర్పాటు చేసుకున్న స్థావరాల వద్ద వాహనాలలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుండి ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్న ఇనుమును దొంగిలిస్తున్నారు.తుని నుండి చెందుర్తి వరకు అక్రమార్కులు జాతీయ రహదారి పక్కగా అనేక స్థావరాలు ఏర్పాటు చేసుకొని రోజుకు వందలాది టన్నుల ఐరన్ చోరీకి పాల్పడుతూ అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇదే ప్రక్రియ ద్వారా చెందుర్తి శివారులో టన్నులు కొద్దీ ఐరన్ ను సేకరిస్తున్న అక్రమార్కులు కత్తిపూడిలో గల ఒక ఐరన్ షాప్ కు తరలించి అమ్మకాలు చేస్తున్నారు. నెల...నెల... అధికారులకు ముడుపులు చెల్లిస్తుండడంతో ఈ అక్రమ ఐరన్ వ్యాపార కార్యకలాపాలు రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా సాగుతున్నట్లు పలువురు తెలిపారు. అలాగే ఇదే జాతీయ రహదారిపై అక్రమ ఆయిల్ వ్యాపారం కూడా జోరుగా సాగుతున్నట్లు తెలియ వచ్చింది.ఆయిల్ మాఫియా కూడా స్థావరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ట్యాంకర్ల నుండి ఆయిల్, పెట్రోల్,నాప్తాను చోరీ చేస్తున్నారు.మరికొందరైతే ప్లాంట్ ల నుండి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న తారును సైతం మింగేస్తున్నారు.జాతీయ రహదారి వెంబడి అక్రమార్కులు ఐరన్, ఆయిల్,తారు కొట్టులను ఏర్పాటు చేయడం ద్వారా చీకటి కార్యకలాపాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున సొమ్ములు ఆర్జిస్తున్నారు. ఈ తతంగం కొన్నేళ్లుగా బహిరంగంగా జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.జిల్లా ఉన్నతాధికారులు తక్షణం స్పందించి జాతీయ రహదారులపై కొనసాగుతున్న అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు




ప్రజాభూమి, గొల్లప్రోలు

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవడమే కాకుండా సమాజాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముందుకు రావాలని కాకినాడ జిజిహెచ్ డాక్టర్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో గొల్లప్రోలు మాధురి విద్యాలయలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఘనంగా జరిగాయి. జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా అధ్యక్షులు కె ఎం ఎం ఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకాన్ని, జనవిజ్ఞాన వేదిక సైన్స్ జెండాలను మాధురి విద్యా సంస్థల చైర్మన్ కడారి తమ్మయ్యానాయుడు, వి సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి వి శ్రీరామారావు మాట్లాడుతూ సైన్స్ ఫలాలు ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకు రావడానికి విద్యార్థులు ఎంతో కృషి చేయాలన్నారు. సాంస్కృతిక కన్వీనర్ కన్నబాబు,సమతా కన్వీనర్ మంగతాయారు, గంగా పావని ఏర్పాటు చేసిన కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా చెకుముకి కన్వీనర్ ప్రభాకర్ వర్మ విజేతల వివరాలను ప్రకటించారు. జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ తుని ప్రైవేట్ పాఠశాలలో కాకినాడ గంగరాజు నగర్ లో గల ఆదిత్య హై స్కూల్ మొదటి స్థానం లభించింది వీరు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టుగా ప్రకటించారు కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ సూర్యనారాయణ కమిటీ సభ్యులు బాలాజీ ఈశ్వర్ రావు చంటిబాబు ఎన్ వి పద్మావతి కోటి పాల్గొన్నారు కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన భారత్ పెట్రోలియం డీలర్ బసా గాంధీ, హెచ్ పి సి ఎల్ డీలర్ మొగలి సీతారామస్వామి, గెజిటెడ్ ఉపాధ్యాయులు పెద్దిశెట్టి లక్ష్మణస్వామి, ఎం వి ప్రభాకర్ ను గొల్లప్రోలు జెవివి మండల నాయకులు దాడి పద్మనాభం, ఏలేటి నాని బాబు, అనిశెట్టి సీతారామరాజు, యుటిఎఫ్ నాయకులు చేదులూరి సూరిబాబు, మేడసాని సత్యనారాయణ,దాసం గోవిందరాజులు టి వీరమణి జి ప్రసాద్ అభినందించారు.

## ఎయిర్ స్ట్రిప్ స్థలసేకరణ యత్నాలు: బేజారెత్తిన బెండపూడి రైతులు
### యనమల హామీ- తీరిన దిగులు

ప్రజా భూమి తుని

అప్పుడూ,,ఇప్పుడూ ప్రజా పక్షాన నిలిచిన జనహృదయుడు యనమల రామకృష్ణుడు.తుని ఆయనకు పెట్టని కోట.సుదీర్ఘ రాజకీయ చిత్రమంతా..జనం ఆయన వెంటే నడిచారు.యనమల కనుసెగలో నడుస్తున్నారంటే ఆషామాషీ కాదు.ఎందుకంటారాఅధికారంలో ఉన్నా, విపక్షంలో ఉన్నా యనమల జనం వెంటే నడిచారు.పరిశ్రమలు కావాలి,ఉపాధి కల్పించాలన్న సదుద్దేశం గల జనబాంధవుడు యనమల.అయితే పరిశ్రమలు వచ్చినంత మాత్రాన ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టబోనని పదేపదే చెప్పుకొస్తున్న రామకృష్ణుడు దానికి కట్టుబడి ఉండడం తుని ప్రజల వరమనే చెప్పాలి.అప్పట్లో దివీస్ కాని, అరబిందో విషయములో రైతుపక్షాన నిలిచిన యనమల అన్నదాతల ప్రయోజనాలను కాపాడిన రైతుబాంధవుడు అంటుంటారూ కోన గ్రామాల రైతులు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తొండంగి మండల రైతాంగంపై మరో పిడుగు వేసింది.అదే ఎయిర్ స్రిఫ్ట్.విమానాల రాకపోకలకు దీనిని ఏర్పాటు చేయాల్సి ఉంది.ఇందుకోసం బెండపూడి విలేజ్ లో 519 ఎకరాల స్థలం సేకరణకు కేంద్రం రంగం సిద్దం చేసింది.దీంతో బెండపూడి రైతు బెంబేలెత్తారు.మా భూముల మాటేంటనని ఆందోళనలో ఉన్నారు.ఈవిషయాన్ని పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడి దృష్టికి రైతాంగం తీసుకొచ్చింది.ఆందోళన వద్దు..రైతు పక్షానే ఉంటానని చెప్పిన యనమల వెంటనే కలెక్టర్ తో మాట్లాడారు.కలెక్టరెట్ కుపంపించారు.ప్రత్యామ్నాయం అన్వేషించాలని సూచించారు యనమల భరోసాతో బెండపూడి రైతు ఆందోళన కుదుట పడింది.

## అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి
### పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డి.జి.ఎం పవన్ కుమార్




ప్రజాభూమి గండేపల్లి.

అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవర్ గ్రిడ్, సూరంపాలెం డీజీఎం పవన్ కుమార్ అన్నారు. ఈరోజు అవినీతి అవగాహన వారోత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2024లో భాగంగా ఉద్యోగస్తులకు మరియు కళాశాల,హైస్కూల్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులకు అవగాహనా సదస్సులు నిర్వహించి జాగృతం చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఉద్యోగస్తులందరితో అవినీతి నిర్మూలనపై సమీకృత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు చిత్రాలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పి.నాయకంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో "దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత యొక్క సంస్కృతి" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పవన్ కుమార్, మేనేజర్ జె. కోటేశ్వరరావు, జె.ఇ. ఏ. ఎస్. ఎన్. మూర్తి మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి సాయి ప్రియ సేవాసమితి సాయం

ప్రజాభూమి శంఖవరం :




మండలంలోని ఎస్ అచ్చంపేట గ్రామానికి చెందిన చింతపల్లి గుర్రాజు ఇల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. దీనితో చింతపల్లి కుటుంబం నిరాశ్రయులయింది. విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు సోమవారం అచ్చంపేట గ్రామానికి వెళ్లి అగ్ని బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులతో జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ మీ కుటుంబానికి సాయి ప్రియ సేవాసమితి అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మేకల కృష్ణ, జ్యోతుల సీతారాంబాబు, కర్రి వినోద్, లచ్చబాబు, మామిడి సత్యనారాయణ, శ్రీను, బొట్టా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

## బాణాసంచా దుకాణాలకు స్థల పరిశీలన చేసిన అధికారులు



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలులో బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు ఆదివారం అధికారులు స్థల పరిశీలన చేశారు. స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో పోలీస్,అగ్నిమాపక అధికారులు పట్టణ శివారులో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో గల స్థలాన్ని పరిశీలించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా దుకాణాలు తీసుకోవలసిన చర్యలపై పరిశీలన జరిపారు. అనంతరం గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ బాణాసంచా వ్యాపారులు 15 దుకాణాలకు అను మతులు పొందినట్లు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యాపారుల ఆయా దుకాణాలు వద్ద జాగ్ర త్తలు పాటించాలన్నారు.ఇసుక, డ్రమ్ములతో నీళ్ల ఏర్పాటు చేసుకుని అప్రమత్తంగా మెలగాలన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు
### తునిలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన



ప్రజా భూమి తుని

తుని రూరల్, టౌన్ సర్కిల్ పరిధిలో పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు కొనసాగుతున్నాయి.రూరల్ సీఐ చెన్నకేశవ రావు, టౌన్ సీఐ గీతా రామకృష్ణ ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా ఇవాళ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.తొలుత సీఐలు చెన్నకేశవ రావు, గీతా రామకృష్ణ రక్తదానం చేసారు.శిబిరానికి విశేష స్పందన లభించింది.

## ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలుపు ఎమ్మెల్యే నెహ్రూ విజయంగా భావించండి
### కూటమి నాయకులకు పిలుపునిచ్చిన జ్యోతుల నవీన్ కుమార్

ప్రజా భూమి జగ్గంపేట

ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూటమి నాయకులను కోరిన కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్. సోమవారం నాడు కిర్లంపూడి మండలంలో గల రామచంద్రపురం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జ్యోతుల నవీన్ . ఈ సమావేశంలో నాయకులతో,కార్యకర్తలతోనూ అయన ముచ్చటించారు. నవీన్ చేతుల మీదుగా టిడిపి సభ్యత్వాలు పలువరికి అందించారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బలపర్చడం జరిగిందని,జిల్లాలో అందరూ పెద్దలతో చర్చించి నెహ్రూ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాజశేఖర్ గెలుపు నెహ్రూ గెలుపేనని అందుకుగాను ప్రతి ఒక్కరు కష్టించి భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా రాజశేఖర్ గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని నాయకులకు నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న పెళ్ళికానుకపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లాస్థాయి, నియోజవర్గ,మండల,గ్రామ స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# డిమాండ్ల సాధన కోసం ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా !

ప్రజాభూమి, రామచంద్రాపురం.



రామచంద్రపురం ఎల్ఐసి కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్లు మహా ధర్నా నిర్వహించారు ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల సంఘం పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మాధవరావు పాల్గొని మాట్లాడుతూ ఎల్ఐసి మేనేజ్మెంట్ దిగి వచ్చేవరకు ఈ పోరాటం ఆగదని ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించని యెడల వచ్చే ఏడాది జనవరిలో ముంబైలో మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు .మినిమం ప్రీమియం లక్ష నుండి రెండు లక్షల వరకు పెంచడం ఏజెంట్ల కమిషన్ తగ్గించేందుకేనని విమర్శించారు . మినిమం పాలసీ లక్ష నుండి రెండు లక్షల వరకు పెంచడం సామాన్యులకు ఎల్ఐసి పాలసీ అందుబాటులో లేకుండా చేయడమేనని అన్నారు .లియాపి అధ్యక్షుడు మస్తాన్ మాట్లాడుతూ సోమవారం ఉదయం నుండి సాయంకాలం వరకు స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్ లో సమ్మె సాయంత్రం వరకు కొనసాగిందని అన్నారు . పాలసీదారుల ప్రవేశ వయసు 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు తగ్గించడం పాలసీదారులను ఎల్ఐసి నుండి దూరం చేయడమేనని ఈసంధర్భంగా విమర్శించారు .తక్షణమే డిమాండ్లు పరిష్కరించి ఏజెంట్లకు న్యాయం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రౌతు గణేష్ పాలకుర్తి సత్యనారాయణ వెంకటేశ్వరరావు మరియు సుమారు 200 మంది ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొని కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు.

# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

**హాజరైన 60 మంది సభ్యులను పేరు పేరున పరిచయం చేసికున్న ఎమ్మెల్యే సత్యప్రభ**

ప్రజా భూమి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యప్రభను నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన మీడియా కార్యవర్గాన్ని ఎమ్మెల్యే సత్యప్రభఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు 60 మందిని ఎమ్మెల్యే సత్యప్రభ పరిచయం చేసికున్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు ఆమెని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆమె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శి తుమ్మల సుబ్బులతో పాటు గౌరవ అధ్యక్షులు మానూరి గంగరాజు,సివిఆర్ వాసు, ఎండి అధికార్, ఉపాధ్యక్షులు గునపర్తి అపురూప్, ఎస్.మల్లిఖార్జునరావు,కోశాధికారి నక్కా నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శి సామన గణేషుతో పాటు పలువురిని శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దాడిశెట్టి వీరబాబు,బోడసింగి నానాజీ,షేక్ సలీం,కీర్తి వివేక్,దాసరి కృపానందం,యనమల జ్యోతిబాబు,బూతుకూరి బాలకృష్ణ,తిరునగరి కృష్ణ, సోరపురెడ్డి పెదబాబు,పులి రాధాకృష్ణ,చంద్రాడ నాగేంద్రలతో పాటు ప్రత్తిపాడు,ఏలేశ్వరం,శంఖవరం, రౌతులపూడి,కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ద్వారంపూడి పై విమర్శలు తగవు టీడీపీపై వైఎస్ఆర్సీపీ మండిపాటు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



బాణా సంచా దుకాణాల కేటాయింపులో జరుగుతున్న అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే తెలుగుదేశం నేతలు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ అధికారులు ద్వారంపూడి మాటే వింటున్నారంటూ టీడీపీ నగరాధ్యక్షుడు మల్లిపూడి వీరు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఆర్డీవో కార్యాలయంఎదుట రోడ్డుపై నిరసన తెలియజేయడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. దీపావళి సందర్భంగా బాణా సంచా దుకాణాలు కేటాయింపులో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపించారు. గతంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలోనే డ్రా తీసి దుకాణాలు కేటాయించేవారని విద్యాసాగర్ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్త సంస్కృతికి తెరలేపి ఓ లాడ్జిలో డ్రా తీసి నచ్చిన వారికి దుకాణాలు కేటాయించుకుంటున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అంతులేని అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ క్రమంలో అధికారులు తీసుకున్న నిర్ణయాలకు తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ద్వారంపూడి కానీ, వైఎస్సార్సీపీ కానీ దుకాణాల కేటాయింపుపై అధికారులకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని ఆయన పేర్కొన్నారు. తమ అక్రమాలు బయటపడతాయనే భయంతో ద్వారంపూడిని వివాదంలోకి లాగి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి అంశాన్ని ద్వారంపూడి తో ముడి పెట్టడం టిడిపికి అలవాటుగా మారిందన్నారు.అధికారులను బ్లాక్ మెయిల్ చేసి పనులు చేయించుకోవాలని ప్రయత్నిస్తూ ప్రజల ప్రాణాలతో టీడీపీ నేతలు చెలగాటం ఆడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.

# మెరుగైన వైద్యం అందించడమే చంద్రబాబు లక్ష్యం

**48 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన కొండబాబు**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 48 లక్షల రూపాయల చెక్ లను 18 కుటుంబాలకు శాసనసభ్యులు వనమాడి కొండబాబు గారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, గత వైసిపి ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా విస్మరించి పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందని, అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం విద్యా వైద్య పై ప్రత్యేక దృష్టి సారించి పాలన చేస్తుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, మేడిశెట్టి ఈశ్వరరావు (చిన్ని) పసగడుగులు శేషగిరిరావు, పొంగా బుజ్జి, నీలకాయల సన్నీ, రిక్కా లక్ష్మి, అమలకంటి బలరాం, రెడ్నం సత్తిబాబు, తెప్పల రామలింగేశ్వరరావు, సతీష్, తాడిచర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# గడువు తీరినా కొబ్బరిచెట్లు కాయలు కొల్లగొట్టారు!

**మంజేరులో వేలం పాటదారుడు నిర్వాకం.**
**మరో ఆరునెలలు వరకూ దింపుకు ఛాన్స్ లేదు.**
**సోమవారం వేల పాటకు ఇష్టపడని పాటదారులు.**
**పంచాయతీ ఆదాయానికి గండి.**
**పాటు గడువు తీరినా మరో రెండునెలలు అవకాశం ఇచ్చి నందుకా?**
**మంజేరు గ్రామ ప్రజలు ఆగ్రహం.**
**సర్పంచ్, కార్యదర్శులు పోలీసులుకు పిర్యాదు.**

ప్రజాభూమి, రామచంద్రపురం






మూడు సంవత్సరాల కాలపరిమితితో గ్రామ పంచాయతీ పరిధిలో కొబ్బరి చెట్లును వాటిద్వారావచ్చే పలసాయం పోందేదుకు వేలంపాట ద్వారా అర్హత పోందిన పాటు దారుడు గడువు తీరినప్పటికి ఎటువంటి సమాచారం లేకుండా మళ్ళీ అదేచెట్లు కొబ్బరి కాయలు, కొబ్బరి బోండాలు విచక్షణా రహితంగా తీయించి పంచాయతీ ఆదాయానికి గండి కొట్టిన సంఘటన మంజేరు గ్రామంలో చోటు చేసుకుంది.దీంతో సోమవారం అవే కొబ్బరి చెట్లుకు వేలంపాట పంచాయతీలో నిర్వహించగా ఇద్దరు వ్యక్తులు వచ్చిన ప్పటికి పాడుకోవడిని ఎవర ఇష్టపడక పోవడంతో వేలం పాటని మళ్ళీ వచ్చే సోమవారానికి కార్యదర్శి శ్రీనివాస్ వాయిదా వేసారు. ఈవిషయాన్ని గ్రామ సర్పంచ్ గుంటూరి అప్పారావు తెలిపారు.ఈసందర్బంగా ఇక్కడ జరుగుతున్న పరిణామాలుపై ఆయన పలు విషయాలు తెలియజేశారు.ఇదిలా ఉండగా 2021నుడి 2024 జూలై31 వరకూ సుమారు 56 కొబ్బరి చెట్లను గ్రామానికి చెందిన దుర్యోధనుల సుబ్బారావు నాడు లక్షా 20 వేల రూపాయలకు వేలం పాట ద్వారా దక్కించుకోగా గత జూలై నెలాఖరుకి సుబ్బారావు పాడిన వేలం పాటగడువు తీరింది.అయితే సుబ్బారావు కోరిక మేరకు మరోరెండునెలలు పోడిగించడంతో మరో రెండు మూడు సార్లు కొబ్బరి కాయలు తీసుకుని సొమ్ము చేసుకున్నారు.అయితే ఆచెట్లకు సోమవారం వేలంపాట జరుపనున్నట్లు గ్రామంలో పంచాయతీ ద్వారా శనివారం దండోరా వేయించారు.ఇదే అదునుగా గత పాటదారుడు సుబ్బారావు ఎటువంటి సమాచారం లేకుండా ఆదివారం శెలవు దినాన్ని ఆసరాగా చేసుకుని కొబ్బరి కాయలు తోపాటు కొబ్బరి బొండాలు, చిన్నసైజు కాయలు సైతం విచక్షణారహితంగా తీయించి మరో ఆరునెలలు వరకూ ఆచెట్లు పలసాయం అందకుండా తీసివేయడంతో వేలంపాటకు ఎవరూ మొగ్గు చూపలేదు .దీంతో విషయం తెలిసిన గ్రామ ప్రజలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈసంఘటనపై గ్రామ సర్పంచ్ అప్పారావు, కార్యదర్శి శ్రీనివాస్ లు గొల్లపాలెం పోలీసులు లకు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.కాగా ఇదే విషయంపై గ్రామానికి చెందిన జనసేననేత జి.వి.కే.చంద్రశేఖర్, బిజేపి నేత పుణ్యముల శివాజీ, పంచాయతీ మెంబర్ పుణ్యమంతుల మణేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ , పుణ్యమంతుల లోవరాజు, గండి సుబ్బరాజు, తదితరులు ఈవిషయంలో సర్పంచ్ అప్పారావు, కార్యదర్శి శ్రీనివాస్ లతో పాటు చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నన్ను అవమానిస్తున్నారు సర్పంచ్.

ప్రజలచే ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్న తనని పలు సందర్భాల్లో అవమానిస్తున్నారని గ్రామ సర్పంచ్ గుంటూరి అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అబివృద్ధి పనులకు శంకుస్థాపన, తదితర కార్యక్రమాలు ల్లో ప్రోటోకాల్కు విరుద్ధంగా పలు సందర్భాల్లో అవమానిస్తున్నారని వాపోయెరు.ఇటీవలజరిగిన పైపులైన్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన తననిపక్కని పెట్టిన అర్హతలేనివారికి అవకాశం ఇచ్చితనకి చివరి క్షణంలో కొబ్బరికాయ కొట్టమని చెప్పడం ఎంతవరకూ సమంజసమని అన్నారు.అలాగే గ్రామంలో వార్డు మెంబర్ బర్త వై.అప్పరావు పలు సందర్భాల్లో తనని దారిలో అడ్డుకుని అవమానానికి గురిచేసారనిఅన్నారు.తనని ఇంత చులకనగా చూడడానికి కారణం ఒక దళిత సర్పంచ్ అవ్వడమేనని అప్పారావు ఆవేదన వ్యక్తంచేశారు.

# ఏ ఎస్ ఆర్ జిల్లా చింతపల్లి నుండి నర్సీపట్నం రౌతులపూడి పిఠాపురం మీదుగా కాకినాడకు అక్రమంగా గంజాయి తరలింపు

**నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన పిఠాపురం పోలీసులు.**

ప్రజా భూమి పిఠాపురం



పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు కి గంజాయి అక్రమ రవాణా గురించి రాబడిన ఖచ్చితమైన సమాచారంపై ఉన్నదారికారుల సూచనలపై నలుగురు ముద్దాయిలు అరెస్ట్ చేసినట్లు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ అరెస్టులకు సంబంధించిన వివరాలు సి ఐ జి శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. కాకినాడ జిల్లా ఎస్ పి విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో, కాకినాడ డిఎస్పీ పర్యవేక్షణలో పిఠాపురం సి ఐ పిఠాపురం టౌన్ ఎస్.ఐ వారి సిబ్బందితో రాపర్తి జంక్షన్, ఎన్ హెచ్ 216 వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా రాపర్తి గ్రామం వైపు నుండి పల్సర్ మోటార్ సైకిల్ పై ఒక వ్యక్తి పైలట్ గా వ్యవహరిస్తూ వస్తుండగా వెనకాల బజాజ్ పాసింజర్ ఆటోలో గంజాయి మూటలు తో వస్తుండగా పోలీసువారిని చూసి కంగారుపడి పారిపోవుటకు ప్రయత్నించగా పిఠాపురం సి ఐ , పిఠాపురం టౌన్ ఎస్ ఐ సిబ్బంది సహాయంతో సదరు నలుగురు నాల్గురు వ్యక్తులని అదుపులోనికి తీసుస్కుని వారి వద్ద నుండి సుమారు 88 కేజీల గంజాయిని స్వాదినపరుచుకున్నాము. వారు అందరిని రిమాండ్ రిపోర్ట్ తో కోర్ట్ లో హాజరు పరుస్తున్నామన్నారు. అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన మొగిలి మనికంటరాజు అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతపల్లి మండలం కుడుములు గ్రామానికి చెందిన గబులంగి మునిరాజు అదే జిల్లా కి చెందిన ఈదుల బయలు గ్రామానికి చెందిన కొర్రా రాము సిద్ధు,బలపం మండలం కోరుకొండ గ్రామానికి చెందిన మామిడి సన్యాసిరాజు, అనే ముద్దాయిల వద్ద నుండి88 కిలోల గంజాయి బజాజ్ పాసింజర్ ఆటోపల్సర్ మోటార్ బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రదమ ముద్దాయి అయిన మొగిలి మనికంటరాజు అను వ్యక్తి కిరంపూడి మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన వ్యక్తి, ఇతను 2016 సినింగ్ పనుల ఏజెన్సీ చింతపల్లి మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో చేస్తూ ఉన్న సమయాలో అక్కడ గంజాయి అమ్మేవారితో పరిచయాలు ఏర్పాటు చేసుకుని అక్కడనుండి గంజాయిని కొనుగోలు చేసి చుట్టు పక్కల ప్రాంతాలలో అమ్ముతూ వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఇతనిపై సామర్లకోట రైల్వే పోలీస్ స్టేషన్, గాజువాక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మరియు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లలో 3 గంజాయి కేసులు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు

# నూతన ప్రభుత్వ మద్యం పాలసీ పగడ్బందీగా అమలు చేస్తాం

**తూర్పుగోదావరి జిల్లా ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిని సిహెచ్ లావణ్య**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ 2024 వ సంవత్సరంను పకడ్బందీగా అమలు చేయడానికి తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 125 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి లైసెన్సులు జారీ చేసే ప్రక్రియ ఈనెల 31 తో ముగియనుందని, ఎవరైతే లైసెన్స్ పొందుతారో వారు ఖచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా మధ్యాన్ని ఎమ్మార్పీ రేట్లుకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహణ కూడా చట్టరీత్యా నేరం ఈ చర్యలకు ఎవరు పాల్పడిన ఎక్సైజ్ చట్టం ప్రకారంగా కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాటుసారవిక్రయాలు ఎక్కడ జరిగిన తయారీ మరియు రవాణా చేసినా, కల్తీ కల్లు, గంజాయి అమ్మకం, రవాణా, అక్రమ నిల్వలు, ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగము, నిల్వలు కలిగి ఉన్నా వారి పైన కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్ కు 7093273981 ఫిర్యాదు చేయ వచ్చునని, సమాచారము తెలిపిన వారి వివరాలు గోప్యముగా ఉంచడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారిసిహెచ్. లావణ్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

# గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో గ్రామస్థులతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిశీలన

**గ్రామంలో దళితవాడల్లో, ఇతర ప్రాంతాలలో సుమారు ఒకటిన్నర కిలో మీటర్ల మేర పర్యటన**
**ఐదుగురు గ్రామస్థులతో కలిసి కంపెనీ లో ఇథనాయాల్ తయారు ప్రక్రియని పరిశీలించిన అధికారులు**
**అస్సాగో కంపెనీ వల్ల ఎదురవుతున్న సమస్యలను గ్రామస్తులతో నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగింది**
**సమస్య పరిష్కారం కోసం కమిటీ వేశాం**
**వారం రోజులపాటు గుమ్మాళ్ళ దొడ్డి గ్రామంలో పర్యటించి , జల, శబ్ద, వాయు కాలుష్యాల పరిస్థితులపై నివేదిక తయారు చేస్తారు**
**తప్పనిసరిగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం -**
**- కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అస్సాగో ఇథనాయల్ పరిశ్రమ వలన గుమ్మాళ్ల దొడ్డి, పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులూ క్షేత్ర స్థాయిలో వాస్తవంగా తెలుసుకునేందుకు, ప్రజల సమస్యలను నేరుగా వారి నుంచి తెలుసు కునేందుకు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఆదివారం గోకవరం మండలం గుమ్మాళ్లదొడ్డి గ్రామంలో కలక్టర్ , సమన్వయ శాఖల అధికారులు, గ్రామస్థులతో కలిసి కలెక్టర్ పర్యటించడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి సంభాషించి సమస్య వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, అస్సాగో ఇథ నాయల్ పరిశ్రమ ను గ్రామస్థుల సమక్షంలో అధికారుల బృందం సంయుక్తంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని అంచనా వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు అధికారులతో కలిసి గ్రామస్తులు తరపున ప్రతినిధుల బృందం ముందుకు రావాలని కోరారు. పరిశ్రమలు, పర్యావరణ, రెవెన్యు, ఎపి ఐ ఐ సి లతో కూడిన అధికారులు బృందం గ్రామస్తులతో కూడి సంయుక్తంగా ప్రొడక్షన్ తయారు చేసే విధానం ను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. పర్యావరణ శాఖ అధ్వర్యంలో వారం రోజులు పాటు అధికారులు ఇక్కడే ఉండి కంపెనీ నుంచి విడుదల అయ్యే జల, శబ్ద, వాయు కాలుష్యాల పరిస్థితులపై నివేదిక తయారు చేస్తారని పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు కలక్టర్ హామీ ఇచ్చారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని, ఈ విషయంలో గ్రామస్థుల సమక్షంలో పరిశీలన కోసం అధికారులకి దిశా నిర్దేశనం చెయ్యడం జరిగిందని కలక్టర్ గ్రామస్థులకు వివరించారు. సమస్య పరిష్కారం కోసం అధికారుల బృందంలో పరిశ్రమల సహాయ సంచాలకులు పి ప్రదీప్ కుమార్, ఫ్యాక్టరీస్ తనిఖీ విభాగం తరపున డిప్యూటి చీఫ్ ఇంజనీర్ ఆర్. త్రినాథ్, శేఖర్, జిల్లా అధికారి జి. స్వాతి, పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర రావు లు అధ్వర్యంలో బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంపెనీ లో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడం కోసం గ్రామస్థులు చందాసి చిన్న బాబు, బులా అబ్బులు, రెడ్డి నారాయణ, పెద్ది నాగలక్ష్మి , ఏ. కృష్ణ ప్రసాద్ హజరు కాగా, అస్సాగో ప్లాంట్ ఇన్చార్జి వి. కే. శుక్లా , జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) శివరామ్ లు ఉత్పత్తి అయ్యే విధానాన్ని వివరించారు. ప్రస్తుతం బియ్యం నూకలను ఉపయోగించి మాత్రమే ఇథనాయల్ ఉత్పత్తి చేస్తున్నట్లు వివరించారు. ఆపరేషన్ తీరును, విడుదల అయ్యే వాయు , శబ్ద కాలుష్య తదితర అంశాలను గ్రామస్థులకు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ , అదనపు ఎస్పి ఏ వి సుబ్బరాజు, ఇన్చార్జి డిఎస్పీ దేవ కుమార్, సహాయ సంచాలకులు పి ప్రదీప్ కుమార్, ఫ్యాక్టరీస్ తనిఖీ విభాగం తరపున డిప్యూటి చీఫ్ ఇంజనీర్ ఆర్. త్రినాథ్, శేఖర్, జిల్లా అధికారి జి. స్వాతి, పర్యావరణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర రావు లు గ్రామస్థులు చందాసి చిన్న బాబు, బులా అబ్బులు, రెడ్డి నారాయణ, పెద్ది నాగలక్ష్మి , ఏ. కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలని సబ్కలెక్టర్.కార్యాలయం వద్ద నిరసన

ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం పట్టణ కార్యదర్శి శివ సాయికు. మాట్లాడుతూ ప్రకాశం జిల్లావ్యాప్తంగాడిగ్రీ,ఇంజనీరింగ్,ఇతర కోర్సులు చదువుతున్న 47423 మంది విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి సంబంధించి ఒక క్వార్టర్ మాత్రమే విడుదల చేసారు మిగతా 3క్వార్టర్లు విడుదల కాలేదు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా గత ఏడాదికి సంబంధించి 1,093,289,253 (109 కోట్ల 32లక్షల 89వేల 253రూపాయలు) పెండింగ్లోవున్నాయి.2024-25 విద్యాసంవత్సరానికి 3వ క్వార్టర్ గడుస్తున్నా నేటికీ విడుదల కాలేదు గత ఏడాది ఈఏడాది కలిపి సుమారు 218కోట్లు పెండింగ్ ఉంది. త్వరలో డిగ్రీ, ఇంజినీరింగ్,ఇతంసెమిస్టర్ పరీక్షలు జరగను న్నాయి పరీక్షలకు ముందుగానే విద్యార్థులు ఫీజు బకాయిలు కాలేజీకి చెల్లించాలని ఒత్తిడి ఉన్నది. ఒకవైపు పరీక్షలు ఒత్తిడి మరోవైపు ఫీజులు ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారు.పీజీ విద్యార్థులకు రావాల్సిన బకాయిలు నేటికీ పెండింగ్ లో వున్నాయి. Go నంబర్ 77రద్దు చేసి పీజీ కి రియంబర్స్ మెంట్ కల్పించాలిసంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి పెరిగిన ధరలకు అనుగుణంగా




మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఫీజుల విషయంలో గొందరగోళానికి తెరదించాలి

.గత వైసిపి ప్రభుత్వం విద్యాదీవెన పథకం పేరుతో మొత్తం ఫీజును 4క్వార్టర్ లలో ఇవ్వాలని నిర్ణయించారు. ఫీజులు తల్లిదండ్రుల ఖాతాలో జమ చేసి తల్లిదండ్రులే కాలేజీలో నేరుగా కట్టేలా అమలు చేసింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ పథకాన్ని తప్పుపట్టారు దీనివలన సకాలంలో ఫీజులు విడుదల చేయనప్పుడు ఆ భారం విద్యార్థులపై పడుతుందని, ఆంక్షలుపేరుతోకోతలు విధిస్తున్నారని, మేముఅధికారంలోకి వస్తే పాత పద్ధతిలోనే రియంబర్స్మెంట్ పథకం పేరుతో ఫీజులను కాలేజీ ఖాతాల్లోనే జమచేసి విద్యార్థులకు ఫీజుల భారం లేకుండా చదువు చెప్తామన్నారు.ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు ముగిసిన సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన హామీని అమలు చేసి మంచి ప్రభుత్వం అనిపించుకోవాలని, రియంబర్స్మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలో వేస్తారా.

కాలేజీ యాజమాన్యం ఖాతాలో వేస్తారా అనే విషయం పై స్పష్టత ఇవ్వాలి.పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలి.తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000 వెంటనే అమలు చేయాలి. మార్కాపురంలో ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. మార్కాపురం ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని వెంటనే మంజూరు చెయ్యాలి మార్కాపురం మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలిలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యపై పోరాటాలు నిర్వహి స్తామని తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, చరణ్, దేవదాస్, జాన్సన్, సాయి, గంగాంజి, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దగ్గుపాటి సోమయ్య తదితరులు ఈనిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్యే, ఎంపీ

ప్రజాభూమి మార్కాపురం

తర్లుపాడు.పూర్వ విద్యార్థుల కలయిక అమోఘం,ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి మరియు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మానవ జీవితంలో అపూర్వ విద్యార్థుల కలయిక అమోఘం, అద్భుతం అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు ఉన్న మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 విద్యా వసంతాల వజ్రోత్సవ వేడుకల కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మరియు పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ సహకారాలతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిగారు, జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఇద్దరి కలయికతో అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ వంతుకృషి చేస్తామని హామీ



ఇచ్చారు. తర్లుపాడు కు జూనియర్ కాలేజీకి పర్మిషన్. మార్కాపురం నుండి తాడి వారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు సుమారు 50 కోట్లతో డబుల్ రోడ్డు ను ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయే పనులకు శ్రీకారం చుడతామన్నారు. తర్లుపాడు రైల్వే స్టేషన్ లో ప్రతి రైలు ఆగేదానికి ప్రయత్నిస్తామన్నారు. అలాగే. ఓవర్ బ్రిడ్జ్ ల విషయంపై కూడా ప్రస్తావించారు మీ అందరి ఆశీర్వాదాలు మాపై ఉన్నంతకాలం మంచి పనులు చేయడానికి ముందం జలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రాస మణి చమత్కారమైన పదాలతో కార్యక్రమాన్ని కనుల విందుగా కొనసాగించారు. అనంతరం గౌరవ ఎంపీ , గౌరవ ఎమ్మెల్యే లను, పాఠశాల స్థల దాతలను, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించిన దాతల అందరిని ఘనంగా పాఠశాల బృందం సన్మానించింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో కూటమి అభ్యర్థులు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ బిజెపి నాయకుడు పివి కృష్ణారావు, మరియు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తల తోపాటు సుమారు 5000 మంది అపూర్వ విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని వజ్రోత్సవ వేడుకలను దిగ్విజయం చేశారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసరెడ్డి మరియు మార్కాపురం శాసనసభ్యులు నారాయణ రెడ్డి మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో హజరత్ ఖాసీం బాబా గారి దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పాద పూజలు అవసరం లేదు...-కనీస వేతనం చెల్లించండి..

**-పని ముట్లు ఇవ్వక పోతే పనులు ఎలా చేయాలి**

**-కార్మికుల నిరసనలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్. పి. శ్రీనివాసులు**

ప్రజాభూమి, హిందూపురంటౌన్

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసిస్తూ, కార్మికులకు పాదపూజలు చేయల్సిన అవసరం లేదని... కనీస వేతన చట్టాన్ని అమలు చేసి వేతనాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి.శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం పారిశుద్ధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, కమిషనర్ చాంబర్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి. శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ, పట్టణ ప్రజలు ఆరోగ్యంగా, పర్యావరణం శుభ్రంగా ఉండాలని పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు కష్టపడి పని చేస్తుంటే వారికి బకాయిలు లేకుండా నెలవారీగా వేతనాలు ఇవ్వాలన్నారు. మున్సిపాలిటీలో జనాభా పెరుగుతున్నప్పటికీ సిబ్బందిని మాత్రం పెంచడం లేదన్నారు. పారిశుద్ధ్యం, ఎన్.ఎం. ఆర్, కోవిడ్, బదిలీ, క్లాస్ డ్రైవర్లకు చట్టబద్ధమైన వారాంతపు, క్యాజువల్, జాతీయ సెలవులు పక్కాగా అమలు చేయాలన్నారు. పనిముట్లు, రక్షణ పరికరాలు, భద్రత




సౌకర్యాలు కల్పించడం, వాహనాల మరమ్మతులు, యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ సకాలంలో ఇవ్వాలన్నారు. ఈ పీఎఫ్, ఈఎస్ఐ అమలులో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలన్నారు. ఈపీఎఫ్ కి సంబంధించిన 4 ఖాతాలను ఒకే ఖాతా కిందకు తీసుకుని రావాలన్నారు. సాధారణ ప్రమాదాలలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో బకాయిలు చెల్లించాలన్నారు. ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అయిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని కోరారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, లేని పక్షంలో జీఓ ఎంఎస్ నెంబర్.36 ప్రకారం కార్మికుల వేతనాలను రూ.24,500 చెల్లించాలన్నారు. ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని కోరారు. గతంలో 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ కాపీలలో పేర్కొన్న ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా ను రూ.5 నుండి 7 లక్షలకు పెంచి, దహన సంస్కారాల ఆర్థిక సహాయం రూ.15 వేల నుండి 20 వేలకు పెంచాలన్నారు. వార్డు కౌన్సిలర్ నుండి దేశ ప్రధాని వరకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను పొగుడుతూ వాళ్ళ కాళ్లు కడిగి



నెత్తిన చల్లుకున్నారని. అయితే వారి సమస్యలను పరిష్కరించడానికి, వారికి ఇచ్చిన హామీని లను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యలతో పాటు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ, స్థానికంగా ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి వాటిని పరిష్కరిస్తామన్నారు. దీంతో పాటు తమ పరిధిలో లేని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు విఆర్ రాము, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి బాబయ్య, రామచంద్ర, గుర్నాథ్, చంద్ర, హనుమంతు, మహిళా నాయకురాలు కవితమ్మ ఓబులమ్మ, మహేశ్వరమ్మ, సుబ్బలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాత్రూంలో కాలు జారి క్రింద పడి వ్యక్తి మృతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలము రాయవరం గ్రామానికి చెందిన గుంటక సత్యనారాయణ తండ్రి వెంకట సుబ్బయ్య, వయసు 75 సంవత్సరాలు, గౌడ్ కులమునకు చెందిన. అతను తన సొంత ఇంటిలో ఒంటరిగా జీవిస్తున్నాడు, సత్యనారాయణకు బీపీ షుగర్ దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నాడు మందులు వాడు తున్నాడు మృతుడు బాత్రూంలోకి వెళుతూ ప్రమాదవశాత్తు కాలుజారి బాత్రూములో పడి చనిపోయినాడు సుమారు ఐదు రోజులు అయి ఉంటుందని, మృతుడి ఇంటిలో ఎవరు లేనందున మృతుడి ఇంటిలో నుంచి దుర్వాసనలు వచ్చుచుండగా చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు ఫిర్యాది చేసిన కోడలు ఉషారాణి తెలిపారు , సమాచారం అందుకున్న పోలీస్ స్టేషన్ వచ్చి రిపోర్టు వచ్చిన మేరకు మార్కాపురం రూరల్ ఎస్సై పి అంకమ్మరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## శతవసంతాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్టడీ మెటీరియల్ వితరణ

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణానికి చెందిన యుత నారాయణ .వెంకటేశ్వర్లు శ్రీమతినారాయణ%శీ లావణ్య స్థానిక జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ లైబ్రరీకి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయుక్తమైన స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి కి అందజేయడం జరిగింది..విద్యార్థులకు రానున్న రోజుల్లో జేఈఈ మెయిన్స్ నీట్టదితర పోటీ పరీక్షలకు ఈ మెటీరియల్స్ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో మానవతా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. హెడ్మాస్టర్ఎం .చంద్రశేఖర్ రెడ్డిమాట్లాడుతునారాయణ.వెంకట వైష్ణవి స్టడీ మెటీరియల్ అందజేసినందుకు ధన్యవాదములు తెలియజేశారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే ఈ మెటీరియల్స్ అందజేయడం చాలా సంతోషంగా ఉంది పేద పిల్లల భవిష్యత్తు కోసం ఈ స్టడీ మెటీరియల్ చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులు స్థానికంగా ఉన్న జడ్.పి.హెచ్ హైస్కూల్ లైబ్రరీ వాడుకోవాలి అని సూచించారు.



## వృత్తివిద్య కోర్సు అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటన

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం మిట్టమీద పల్లె గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందువృత్తి విద్య కోర్సులు చదివే విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటన స ంద ంర్భ ంగా మార్కాపురంలోని%ఖ%1 గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా 200 మంది విద్యార్థిని ,విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్యులు వేణు గోపాల్ ,ఉపాధ్యాయులు షేక్గౌస్ మొహిద్దీన్,బి మోహన మరియు వృత్తివిద్యా ఉపాధ్యాయులైె నటువంటి ఉస్మాన్ బాష , సందర్శించి కళాశాలలోని అన్ని ప్రయోగశాలల్ని వాటి యొక్క విశిష్టత గురించి అక్కడఉన్నటువంటిఉపాధ్యాయులచే సవివరంగా నేర్చుకోవడం జరిగింది . ఏ వన్ గ్లోబల్ వారికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్మరియుఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాసందర్శించడంద్వారావిద్యార్థులలోఒకప్రత్యేకమైనటువంటిఆలోచనలు పెంపొందించడం టెక్నాలజీని ఎలావినియోగించుకొని భవిష్యత్తులో ప్రయోజకులు కాగలరో

## మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ని ముట్టడించిన కార్మికులు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అక్రమంగా నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను వెంటనే విధులకు తీసుకోవాలని కమిషనర్.. సమాధానం చెప్పాలని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో 14వ రోజు రిలే దీక్షల సందర్భంగా బైఠాయించి నిరసన తెలియజేసిన కాంటాక్ట్ ఇంజనీరింగ్ కార్మికులు. కమిషనర్ ఫిర్యాదుతో మున్సిపల్ ఛాంబర్ కు చేరుకున్న పట్టణ ఎస్ఐ, పోలీసులు. నిబంధనలకు విరుద్ధంగా కమిషనర్ కార్యాలయంలో ధర్నా చేయకూడదంటూ చెప్పిన ఎస్ఐ సైదుబాబు. తమ ఉద్యోగాలు ఇప్పించాలంటూ ఎస్ఐ కాళ్లు పట్టుకున్న కార్మికులు. కార్మికుల దీనస్థితిని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

## సభ్యత్వ నమోదులో మనం ముందుండాలి

**ఓటర్ల సంఖ్యలో మూడో వంతు మందితో సభ్యత్వ నమోదు చేయించాలి**

**పార్టీ శ్రేణులకు అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దిశా నిర్దేశం**

ప్రజాభూమి, అనంతపురము



గతంలో ఎప్పుడూ లేని విధంగా పార్టీ శ్రేణులంతా కలిసి 2024 ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం రికార్డ్ స్థాయి మెజార్టీతో తెలుగుదేశం పార్టీని పార్టీని గెలిపించారని, ఇప్పుడు మరోసారి అదే ఉత్సాగాంతో పార్టీ సభ్యత్వ నమోదును బాధ్యతగా తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిశా నిర్దేశం చేశారు. ఉదయం నియోజకవర్గంలోని నాలుగు పంచాయతీల నాయకులు, సాయంత్రం నగరంలోని 16 డివిజన్ల నాయకులతో ఎంఎల్ఏ సమావేశం నిర్వహించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం లక్ష్మీనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పంచాయతీల వారీగా, డివిజన్ల వారీగా ఎంత మంది ఓటర్లు ఉన్నారన్న దానిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. మీ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉంటే.. అందులో కనీసం మూడో వంతు మన పార్టీ సభ్యత్వం తీసుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 2లక్షల 90వేలకు పైగా ఓట్లు ఉన్నాయని, ఇందులో మనం లక్ష సభ్యత్వం చేయడం పెద్ద విషయం కాదన్నారు. ఇప్పటికే మనకు వచ్చిన ఓట్ల ఆధారంగా మనం సభ్యత్వ నమోదు చేసినా, లక్ష్యాన్ని చేరుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. సభ్యత్వ నమోదులో మనం రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల బలం మనకుందని, అదే సమయంలో యోగక్షేమాలు చూసే బాధ్యతను జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్నారని ఎమ్మెల్యే సమావేశాల్లో తెలిపారు. మంత్రి నారా లోకేష్ అన్ని విధాలుగా ఆలోచించి, బీమా కూడా రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు పెంచారన్నారు. అలాగే కుటుంబ సభ్యులు అనుకోకుండా మరణిస్తే, వారి పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత కూడా ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్నారు. పార్టీ కోసం ఎంతో మంది పని చేసే వారు ఉన్నారని, అలాగే పార్టీని ఇష్టపడే వారు ఉన్నారని, వారందరికీ ఈ విషయాలు అర్థమయ్యేలా వివరంగా తెలియజేసి సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. మన పెట్టుకున్న లక్ష్యాన్ని మరో 25 రోజుల లోపు చేరుకోవాలని నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## రక్తదానం పట్ల అపోహలు వద్దు

**-రక్తదానంతో ఎంతో మంది ప్రాణాలు కాపాడవచ్చు**

**-రక్తదానం శిబిరం ప్రారంభంలో డి.ఎస్.పి మహేష్**

ప్రజాభూమి, హిందూపురంటౌన్

రక్తదానం పట్ల ఎటువంటి అపోహలు వద్దని డి.ఎస్.పి మహేష్ పేర్కొన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాలను పురష్కరించుకుని సోమవారం జిల్లా ప్రభుత్వ అసుపత్రి రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని డి.ఎస్.పి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రక్తదానం చేయడానికి వచ్చిన అందరితో డి.ఎస్.పి. ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బంది అనేక సమస్యలతో విధులు నిర్వహించాల్సి వస్తోందని, అటువంటి వారి కోసం వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆపదలో ఉన్నవారికి, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి రక్తం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం 60వ సారి రక్తదానం చేసిన ఉమర్ ఫారూక్ ఖాన్ ను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజగోపాల్ నాయుడు, ఇతర పోలీసు అధికారులు, పోలీసులు, ప్రజా సంఘాల నాయకులు,సామాజిక సేవకులు లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, చోటు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ, రాజమహేంద్రవరం

# పర్యాటక రంగంలో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలబెడతాం

**బ్రిడ్జి లంక లో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్**

**2025 ఏప్రిల్ నుంచి నూతన టూరిజం అభివృద్ధి కార్యక్రమాలు**

**చిత్ర పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తాం**

**తెలుగు చలనచిత్ర పరిశ్రమ స్టూడియో ఈ ప్రాంతంలో ఏర్పాటు చెయ్యండి**

**- పర్యటక శాఖ మంత్రి కందులు దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర సాంస్కృతిక రాజధాని కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతాన్ని, అందుతో పాటుగా రాష్ట్రంలో పర్యాటకం, సంస్కృతిని, సినిమాటోగ్రఫి రంగాలను సమ్మిళితం చేసి సమగ్ర అభివృద్ధిని సాధించే దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.రాజమండ్రి వద్ద గోదావరి నదిలో బ్రిడ్జి లంక లో "ఆహ్వానం కిచెన్" ఫ్రాంచేజిస్ ఆధ్వర్యంలో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను మంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మరింత గుర్తింపు కలుగ చేసేందుకు, త్వరలోనే హేవలాక్ బ్రిడ్జి సమీపంలోని గోదావరి తీరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆ క్రమంలో రానున్న గోదావరి పుష్కరాలు నేపథ్యంలో గోదావరి తీరాన్ని అందంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఏదైనా ఒక ప్రాంతానికి పర్యాటకులు వస్తే కనీసం స రెండు మూడు రోజుల పాటు ఉండేలా వసతులు కల్పిస్తామని, అందుకు ప్రభుత్వ ప్రవేటు భాగస్వామ్యం తో అడుగులు వేయడం జరుగు తుందన్నారు. ఒక లక్ష రూపాయల పెట్టుబడి తో టూరిజం సర్క్యూట్ ల కనీసం 8 నుంచి 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సత్ఫలితాలు సాధిస్తామని మంత్రి వెల్లడించారు. కేబినెట్ సబ్ కమిటీ లోని దేవదాయ శాఖ, అటవీశాఖ, వైద్య, పర్యాటక శాఖలతో కలిసి రాష్ట్రంలో ఎకో, అడ్వేంచర్, వెల్ నెస్, టెంపుల్ టూరిజంలను అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

అందాలొలికే గోదావరి లో బ్రిడ్జి లంక లో ఫ్లోటింగ్ రెస్టారెంట్ ను ప్రారంభించడం పర్యాటకులకు మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఒకవైపు అందమైన గోదావరి నది, మరోవైపు నర్సరీలు ఆ మధ్యన ఫ్లోటింగ్ రెస్టారెంట్ లో భోజనం చేయడం ప్రతి ఒక్కరూ మధురానుభూతి ని కలుగ చేస్తుందని మంత్రి తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యకలపాలకు తావులేకుండా చూడాలన్నారు. ఆహ్వానం కిచెన్ ఫ్రాంచేజీస్ దేశీయంగా మహానగరాల్లో ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి ఉందని, ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్లోటింగ్ రెస్టారెంట్ విజయవంతంగా కొనసాగాలన్నారు. నిబంధనలు పాటించి పది కాలాల పాటు విజయవంతంగా నిర్వహించడంలో నిబద్ధతతో ఉండాలని మంత్రి నిర్వాహకులకి శు భాశీస్సులు అందజేశారు.రాబోయే ఐదేళ్ల కాలానికి పర్యాటక రంగంలో అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. కేరళ కంటే అందమైన ప్రదేశాలు ఉన్న ఆంధ్రప్రదేశ్లో పర్యాటక రంగం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఉన్న సహజమైన ప్రకృతి అందాలతో ఇతర రాష్ట్రాలకన్నా పర్యాటకాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి తద్వారా ఆదాయం పెంపొందించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో పర్యటక రంగాన్ని పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా రావడం శుభ పరిణామమని పేర్కొన్న మంత్రి దుర్గేష్ రాష్ట్రానికి తద్వారా పర్యాటక రంగంలో విస్తృతంగా పెట్టుబడులు వస్తాయన్న ఆశాభావం ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అభిప్రాయపడ్డారు. పిపిపి విధానంలో పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, టూరిజం బోర్డ్, అధికారులు అందరం ఐకమత్యంగా పనిచేసి టూరిజంను అభివృద్ధి చేస్తామని మంత్రి ఉద్ఘాటించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెరిగే కొద్దీ ఉపాధి కూడా అంతకి పదిఇంతలు స్థాయిలో పెరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు.రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అవసరమైన అన్ని అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం జరిగి చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని కాంక్షించారు. చిత్ర పరిశ్రమకు విశాఖపట్నం అన్ని విధాల అనుకూల ప్రాంతమని తెలుపుతూ స్టూడియోల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యటక శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఏ. పద్మవతి , జనరల్ మేనేజర్ రాజారామ్ , శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాసు, రాష్ట్ర టూరిజం బోర్డ్ సభ్యులు వాసిరెడ్డి రాంబాబు, టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి స్వామి నాయుడు, జిల్లా టూరిజం అధికారి పి. వెంకటచలం, "ఆహ్వానం కిచెన్ ఫ్రాంచేజిస్" ప్రతినిధి శ్రీనివాస్, కూటమి ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## వాలంటీర్లకు ఇచ్చిన హామీ అమలు కోరుతూ కలక్టరేట్ ధర్నా

### బకాయి 5 నెలల వేతనం చెల్లించాలని డిమాండ్

### నవంబర్ 1, 2 తేదీలలో మండల దీక్షలకు సిద్ధపడుతున్న వాలంటీర్లు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




ఏపీ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం సిఐటియు అనుబంధం పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం బాల చెరువు సెంటర్ వరకు ర్యాలీ చేశారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల మీనా గారికి అందించారు. ఈ ధర్నా సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వాలంటీర్ల యూనియన్ జిల్లా కో కన్వీనర్ ఇనకోటి వరుణ్ కుమార్, కునిరెడ్డి రవి మాట్లాడుతూ,ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు వాలంటీర్లను రాజీనామా చేయొద్దని, మా ప్రభుత్వ అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తామని అలాగే పారితోషకాన్ని ఐదు వేల నుండి పదివేలకు పెంచుతామని హామీ ఇచ్చిన విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తికావస్తున్నా నేటికీ ఒక్క రూపాయి వేతనం కూడా అందలేదని, తక్షణం బకాయి పెట్టిన ఐదు నెలల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లపై వైసీపీ ముద్రవేసి తొలగించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని ఉద్యోగ భద్రతకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో కుటుంబానికి కొంతమేరైనా చేదోడుగా ఉంటుందనే ఉద్దేశంతోనే వాలంటీర్లుగా ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేశామని, కరోనా సమయంలో వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు గుర్తుచేసుకునైనా వ్యవస్థను కొనసాగించాలని కోరారు. నవంబర్ ఆరో తేదీన జరిగే క్యాబినెట్ మంత్రుల సమావేశంలో వాలంటీర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. నవంబర్ 1, 2 తేదీలలో మండల తాహసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన దీక్షలు చేస్తున్నామని ఉద్యమ కార్యచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, తొట్టిపూడి రాజా, మేడిశెట్టి వెంకటరమణ, నందేశ్వరరావు, వాలంటీర్ల సంఘం నాయకులు అడ్డాల ప్రకాష్, దాట్ల రమేష్, దుర్గాప్రసాద్, సతీష్, ప్రవీణ్, వరలక్ష్మి, పిల్లా భవాని, శ్రీదేవి, జాకబ్, నిమ్మన నాగలక్ష్మి, డి.గంగా భవాని తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ హైస్కూల్ మెయిన్'రోడ్ గేటు తెరవాలి: పౌరసంక్షేమసంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




టిటిడిసెంటర్ లో వున్న పిఆర్ హైస్కూల్ డిఇవో కార్యాలయం పి ఆర్ సైన్స్ సెంటర్ ప్రాంగణా లకు మెయిన్ రోడ్ లో వున్న ప్రధాన గేటును మూసివేయడం వలన ప్రజలకు విద్యార్థులకు ఉద్యోగులకు ఇబ్బందు లు కలుగుతున్నాయని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. ఇక్కడి రహ దారి నుండి ప్రవేశం కల్పించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు డిమాండ్ చేశారు. ఈ ప్రాంగణంలో మెయిన్ రోడ్ గేట్ నుండి టిటిడి సెంటర్ గేటు వరకు వున్న మార్గంలో విద్యుత్ స్థంభాలు దీపాలు లేకపోవడం వలన రాత్రి వేళల్లో పూర్తి అంధకారంలో మగ్గుతున్న దుస్థితి వుందన్నారు. మద్యం గంజాయి సేవించే అసాంఘిక శక్తులు ఇక్కడి ప్రాంతం లో గుమిగూడుతున్న సమస్యలున్నాయ న్నారు. పగటి వేళల్లో ప్రభుత్వ వేళల ప్రకారం మెయిన్ రోడ్ గేటు తెరిచి వుంచే నిర్వహణ చేయాలని విజ్ఞప్తి చేశారు. నగర పాలక సంస్థ ద్వారా 6 విద్యుత్ స్థంభాలు ఫ్లడ్ లైట్ల వెలుగులో ఇక్కడి ప్రాంగణాన్ని వెలుగు మయం చేయాలన్నారు లేకుంటే మత్తు వ్యసనా లకు అరాచకాలకు అడ్డాగా మారే ప్రమాదం వుందన్నారు.

## కాకినాడ లో కాకరేగుతున్న ఎంపీ, ఎమ్మెల్యే మధ్య వర్గపోరు...

### ఎంపీ వర్గానిదే పైచేయి..రోడ్డెక్కిన ఎమ్మెల్యే వర్గం...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకుండానే పొత్తు దర్మం నవ్వులు పాలవుతుంది.భారతీయజనతా పార్టీ , జనసేన పార్టీ, తెలుగు దేశం పార్టీల ఉమ్మడి అజెండా తో అధికారంలోకి వచ్చినప్పటికీ కూటమి ధర్మానికి ఉమ్మడి నాయకులు తూట్లుపొడిస్తున్నారనే ఆరోపణలు వినవచ్చాయి. తాజాగా ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తూ జరిగిన ఘటన కూటమి మధ్య విభేదాలు బైట పడ్డాయి. దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే బాణాసంచా దుకాణం తెలుగు దేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అనుచరులు అన్నీ రకాల అనుమతులు పొంది దుకాణంలో సరంజామ సర్దికునే సమయంలో కాకినాడ ఆర్ధివో కార్యాలయం నుండి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అనుచరులు ఏర్పాటు చేసే దీపావళి బాణాసంచా దుకాణం అనుమతులు రద్దు చేస్తున్నట్లు సమాచారం రావడంతో నగర పార్టీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు కార్యకర్తలతో కలిసి ఆర్థివో కార్యాలయానికి చేరుకొని వివరణ కోరగా వారికి సరైన సమాధానం రాకపోవడం తో రోడ్డు పై బైటయించి ఆమదోళనకు దిగారు. ఈ సందర్భంగా టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు మాట్లాడతూ పొత్తు దర్మం లో భాగంగా జనసేన పార్టీ కార్యకర్తలు ఒక షాపు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఒక షాపు ఏర్పాటు చేసుకోగ అందుకు అవసరమైన అన్నీ రకాల అనుమతులు తెచ్చుకోవడం జరిగిందని తెలిపారు. అయితే సోమవారం కేవలం తెలుగు దేశం పార్టీ కి చెందిన షాపు అనుమతులు రద్దు చేయడం వెనుక కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస హస్తం ఉందని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలానే మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి సలహా మేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధికారాలను ఒత్తిడి తెచ్చి తమ శాపును మూయించే విధంగా కుట్ర చేసీ ఎమ్మెల్యే వర్గాన్ని కించపరచాలని ఎంపీ చూస్తున్నారని ఆరోపించారు. తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ గదులు సాయిబాబా, చిన్న తదితరులు ఉన్నారు.

## జిల్లాలో లైసెన్సు కళ్గిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధలనకు లోబడి బాణసంచా తయారీ లేదా విక్రయాలు చేయాలి...

**బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలి.**

**జిల్లాలో అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు ఏర్పాటు చేసాం.**

**ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.**

**తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ గారి ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారు. ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారము భద్రత చర్యలు తీసుకుంటున్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణ దారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని అన్నారు. బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీ చేపట్టే వారు ఈ క్రింది ముఖ్య సూచనలు తప్పక పాటించాలి.బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలి. బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలి.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలి. దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రతీ దుకాణం వద్ద ఫైర్ ఎక్సటింగిశేర్స్ (అగ్నిమాపక యంత్రాలు), తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలి. మైనర్లను బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టుకొనరాదు.

లైసెన్సు కలిగివ్వు విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలి.జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా రహస్యముగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని, నిల్వ ఉంచినట్లు గాని, విక్రయిస్తున్నట్లు గాని సమాచారం ఉన్నచో పోలీసు వారికి వెంటనే 112 కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడునని జిల్లా ఎస్పీ అన్నారు.

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను మర్యాదపూర్వకంగా కలిసిన ఠాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం

**ప్రత్తిపాడు నియోజకవర్గ ఠాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లోగో ఆవిష్కరించినప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ...**





ప్రజా భూమి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లాలో మెట్ట ప్రాంతమైన ప్రత్తిపాడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతులు మీదుగా "ప్రత్తిపాడు ఠాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్" లోగోను ఆవిష్కరించారు. ఈ మేరకు ప్రత్తిపాడు లోని నూతనంగా ప్రత్తిపాడు ఠాగూర్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోని సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా దొడ్డ వీరన్న అనే బాబ్జి (10 టీవీ), అధ్యక్షుడిగా నిమ్మల హరిబాబు (టీవీ-5), ఉపాధ్యక్షుడిగా మణుగుల రామకృష్ణ (టీవీ-9), కార్యదర్శిగా దొడ్డి శ్రీనివాస్ (99టివి), ఉప కార్యదర్శిగా దేవరపు మధు (బిగ్ టీవీ), కోశాధికారి గా చిలికోటి సుధీర్ (సాక్షిటీవీ) కార్యవర్గ సభ్యులుగా పెంటకోట సాయిబాబు (రాజ్ న్యూస్) శరకణం నాగేంద్రబాబు (ఐ న్యూస్), దొంతంశెట్టి సతీష్ (ఆర్ టివి), తొగరా సూరిబాబు (బిఆర్ కే న్యూస్)ను ఎన్నుకున్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే సత్యప్రభ దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను మంజూరయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందివ్వాలని ఆమె కోరారు.

## జి ఏ పి ఆధ్వర్యంలో పొలంబడి క్షేత్ర దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం నందు ఖరీఫ్ 2024 పంట కాలంలో 14 వారాలపాటు రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి చివరి వారం క్షేత్ర దినోత్సవంలో పంట కోత ప్రయోగం చేసి దిగుబడి వివరాలను గూర్చి తెలిపి పెట్టుబడులు తగ్గడం ద్వారా రైతుకు నికరంగా 10, రూపాయలు లాభం వచ్చింది అని తెలపడం జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పొలంబడి నందు ఇప్పటివరకు చేసిన కార్యక్రమాల గూర్చి రైతులకు తెలిపారు. తదుపరి పొలంబడి కొలాబరేటర్ గోగుల లక్ష్మినారాయణ గారు తాను నేర్చుకున్న సాంకేతిక విజ్ఞానాన్ని గూర్చి ఇతర రైతులతో అనుభవాలు పంచుకున్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) ప్రకృతి వ్యవసాయంపై ఉన్న ఆశక్తి గూర్చి వివరిస్తూ ఈ పొలంబడి కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత చేరువ చేసినందుకు వ్యవసాయ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి డి ఏ , ఎఫ్ టి సి పెద్దాపురం మాట్లాడుతూ పొలంబడి నందు సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. తదుపరి పొలంబడిలో ఉత్తమ రైతులకు ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సన్మాన గ్రహీతలు గోగుల లక్ష్మినారాయణ సంగన ప్రభూజీ ,చిలకమర్తి ఆదినారాయణ అడ్డాల త్రిమూర్తులు రంధి లక్ష్మయ్య అల్లం బ్రహ్మం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ గొల్లపల్లి.నరసింహమూర్తి (బుజ్జి),డి డి ఎ జిల్లా వనరుల కేంద్రం పెద్దాపురం బి.హరి , ఏ డి ఏ వై వి గంగాధర్ , ఎఫ్ టి సి ఏ ఓ డి సంజీవ్ కుమార్ , గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు , వైస్ ఎంపీపీ సాదే లోవరాజు, గ్రామ నాయకులు ధనేకుల

## రిటైర్మెంట్ అయినా తనకు రావలసిన సొమ్ము పోవడంతో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన లకమణి వీర వెంకట సత్యనారాయణ అను ఆర్టీసీ డ్రైవర్ ఏలేశ్వరం ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేసి మెడికల్ అన్ పిట్ కారణముగా సుమారుగా నాలుగు సంవత్సరాల క్రితం రిటైర్ అయినా తనకు రావలసిన బెనిఫిట్స్ రాక పోవడం చేత ఆ డబ్బులు గురించి ఎదురు తెన్నులు చూసి చూసి తనకు ఉన్న ఆర్థిక ఇబ్బందులు వలన జీవితం మీద విరక్తి చెంది తాను చనిపోవాలనే ఉద్దేశంతో ఆదివారం రాత్రి గడ్డి మందు తాగినట్లు సదరు విషం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వైద్యం నిమిత్తం ఏలేశ్వరం గవర్నమెంట్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా తాను వైద్యం పొందుతూ గత రాత్రి 11:40 నిమిషాలకు చనిపోయినట్లు సదరు విషయమై ఏలేశ్వరం ఎస్ ఐ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం చనిపోయిన వ్యక్తిని రక్త బంధువులకు అప్పగింగించారు. డ్రైవర్ సత్యనారాయణకు భార్య ఇద్దరు మగ పిల్లలు సంతానము ఉన్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై రామలింగం తెలిపారు.

# కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కార్యకర్తల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి ఆదేశానుసారం స్థానిక సంత బజార్ లోని ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వ నమోదు చేశారు. అనంతరం రామమునిరెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. అలాగే సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలు ఆకర్షితులై సభ్యత్వ నమోదు చేసినట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తకు టిడిపి అండగా ఉంటుందని, వీరి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, వేమాకుమార్, మడక శ్రీను, యూనిట్ సభ్యుడు జబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ

## తహసీల్దార్ మురాషావ

ప్రజా భూమి ఒంటిమిట్ట:




రైతు భూ రీసర్వే సమస్యల పరిష్కారం కోసమే ఈ గ్రామసభలను నిర్వహిస్తున్నామని సిద్దవటం తహసీల్దార్ మురాషావలి తెలిపారు. సిద్దవటం మండలంలోని ఎస్. రాజంపేట గ్రామంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురాషావలి మాట్లాడుతూ రైతులు భూముల రీసర్వే పై పరిష్కారం కొరకు ఈ గ్రామ సభలు జరుతున్నాయన్నారు. కొంత మంది రైతులు మిట్ట ప్రాంతాల్లో ఉన్న భూములకు వెళ్లేందుకు రహదారి కావాలని గ్రామ సభలో అర్జీలను సమర్పించారన్నారు. రహదారిని పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు ప్రభాకర్ రెడ్డి, సచివాలయ సర్వేయర్లు ఖాజాముద్దీన్, పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్లు రమణ, సంజీవరాయుడు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కుంచా సోమయ్య సేవలు వెలకట్టలేనివి

పులివెందుల ప్రజాభూమి



కుంచాసోమయ్య రెండో వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వికలాంగుల కార్యాలయంలో వికలాం గులకు ప్లేట్లు, గ్లాసు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కుంచా సోమయ్య సేవలో వెలకట్టలేమని , మంచి మనసున్న వ్యక్తి మనవతా మూర్తి , స్నేహ శాలి, సేవ తత్వరులుగా పేరుగాంచిన స్వర్గీయ కుంచా సోమయ్య సేవలు అమోఘమని ఆయన గతంలో పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీలో మెంబర్ గా కూడా కొనసాగారు అన్నారు. అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచా సోమయ్య కుటుంబ సభ్యులు, శివ, చంద్రశేఖర్ ఉమాదేవి ,చందన ,హరీష్ సుమలిక, లోకేష్ లు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డి.ఎస్.పి మురళి





పులివెందుల ప్రజా భూమి

పులివెందుల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం వారోత్సవాలలో భాగంగా పులివెందుల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పి మురళి నాయక్ ఇబ్బంది కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆయన అన్నారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను పోలీస్ సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, వేంపల్లి సీఐ సురేష్ , ఎస్సై నారాయణ,రక్తనిధి వైద్యులు డాక్టర్ భార్గవ్,డాక్టర్ నాహిద్, డాక్టర్ రాజేశ్వరి, స్టాఫ్ నర్స్ అన్నమ్మల్, ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ,స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల భాధ తాళలేక గడ్డి మందు తాగి రైతు ఆత్మహత్య

ప్రజాభూమి, వేంపల్లి



అప్పుల భాధ తాళలేక శ్రీనివాసులురెడ్డి అనే రైతు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వేంపల్లి ఎస్సై రంగారావు తెలిపారు. వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి గారి శ్రీనివాసులురెడ్డి వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఇరవై లక్షల రూపాయలు అప్పులు చేసినట్లు తెలిపారు. అప్పుల భాధ తాళలేక , చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది ఆదివారం రాత్రి తన పొలం వద్ద కు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య శశికళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగారావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టపాసుల దుకాణాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి

## ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్

ప్రజాభూమి ఒంటిమిట్ట:

బాణాసంచా అమ్మే దుకాణాలు నిలువ చేసే వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లేనిపక్షంలో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ అన్నారు దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆయన క్షుణ్ణంగా వివరించారు గతంలో వివిధ ప్రాంతాల్లో ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజాసేషను ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రాలకు నిలువ చేసే విఫయించే దుకాణాలు వారికి ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు,



బాణాసంచా అమ్మే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొంది ఉండాలని అన్నారు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రత ప్రమాణాలు పాటించాలని అన్నారు, విక్రయ కేంద్రాల వద్ద పెట్రోల్, అగ్గిపెట్టెలు, ఇతర వస్తువులు అనుమతించరాదని అన్నారు. విద్యా సంస్థలకు వైద్యశాలలకు దూరంగా బాణా సుజా విక్రయాలు జరుపుకోవాలని అన్నారు,ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలిండర్లు రెండు బకెట్లు పొడి ఇసుక,నీరు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు పిల్లలు కాల్చేటప్పుడు పెద్దవాళ్లు పక్కన నిలబడి జాగ్రత్త తీసుకోవాలని గడ్డివాములు పశువుల పాకలు పెట్రోల్ బంకుల దగ్గర ఎట్టి పరిస్థితులను పటాకులు కాల్చకూడదని ఆయన అన్నారు టపాసులను కాల్చిన తర్వాత చేతులను ముక్కుల్లో నోట్లో పెట్టుకోవడదని సూచించారు పటాకులు కాల్చేటప్పుడు కాటన్ డ్రెస్సులు మాత్రమే వేసుకోవాలి అన్నారు లైసెన్సులు లేకుండా ఎవరైనా మందు గుండు సామాగ్రి అమ్మిన తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాష్ట్రంలోని అర్హులైన మహిళలందరికీ దీపావళి కానుక

## - టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలోని అర్హులైన పేద మహిళలందరికీ దీపావళి నుంచి ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను కూటమి ప్రభుత్వం సరఫరా చేయడం హర్షణీయమని వేంపల్లె కు చెందిన కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి. జయరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవిని పులివెందుల లోని ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. వేంపల్లి పట్టణం అభివృద్ధికి కృషి చేయాలని బీటెక్ రవి ని కోరారు. అనంతరం సింగారెడ్డి. జయరామిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన మహిళలకు ఒక సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు చంద్రబాబు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరాతో 5 సంవత్సరాల కాలంలో దాదాపు 13,500 కోట్ల రూపాయలు ప్రభుత్వం పై అధనపు భారం పడనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. సూపర్ 6 పథకాలలో భాగంగా వృద్దులకు 4 వేల రూపాయలు , వికలాంగులకు 6 వేల రూపాయలు అందజేస్తున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి పేదల కడుపు నింపుతున్నారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని అన్నారు. పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి పులివెందుల ఇంఛార్జి బిటెక్ రవి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలి

## - ఇంచార్జి కమాండెంట్ డి. నాగేశ్వరప్ప

ప్రజా భూమి ఒంటిమిట్ట:






రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలని ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప పోలీసులకు పిలుపు నిచ్చారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11 వ ఏపీఎస్పీ బెటాలియన్ లో సోమవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలలు 2024 లో భాగంగా కళ్యాణ మండపము నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమాండెంట్ మాట్లాడుతూ పోలీసులు దేశ, రాష్ట్ర ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. వైద్యులు కేసుల్లో బిజీగా ఉన్నప్పటికీ పోలీసులు వస్తూనే వారికి వైద్యసేవలు చేసి పంపిస్తుండడం హర్షణీయమన్నారు. వైద్య శిబిర కార్యక్రమానికి, బెటాలియన్ యూనిట్ వైద్యాధికారిణి దివ్యా రాణి,డాక్టర్ ఎల్. ఆనంద్ (ఆర్థోపెడిక్ ), డాక్టర్ డి. మురళీ క్రిష్ణ (పిడియాట్రీషియన్), డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి, (డెంటిస్ట్), డాక్టర్ చరిష్మా, గైనకాలజిస్ట్, డాక్టర్ యోగ్య, ఆప్తమాలోజిస్ట్, డాక్టర్ రాజేంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్, రిమ్స్, కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి బృందం,డాక్టర్లు హాజరయ్యారు. దాదాపు 189 మంది అధికారులు, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులు మరియు బెటాలియన్ చుట్టూ పక్కల గ్రామ ప్రజలకు, చిన్నపిల్లకు, వృద్ధులకు వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణి చేశారు. అలాగే రక్తదాన కార్యక్రమం నిర్వహించగా పోలీస్ సిబ్బంది 29 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఏం. థియోఫిలాస,యూనిట్ మెడికల్ ఆఫీసర్ దివ్య రాణి, ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐ లు,యూనిట్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఓపెన్ స్కూల్ ప్రవేశాల సంఖ్య మరింత పెంచాలి

## రాష్ట్ర ఓపెన్ స్కూల్ సమన్వయకర్త నాగేంద్ర రావ్

ప్రజా భూమి,తిరుపతి,

ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశాల సంఖ్యను మరింతగా పెంచాలని రాష్ట్ర కోఆర్డినేటర్ నాగేంద్ర రావ్ అన్నారు. తిరుపతి జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలతో తిరుచానూరులో సోమవారం సాయంత్రం అడ్మిషన్ ల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రెగ్యులర్ 10వ తరగతి నందు 243 మంది మధ్యలో చదువు మానివేసిన వారు ఉన్నారని వారిని చైతన్యపరిచి ఓపెన్ స్కూల్ నందు చేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు పరంగా చూస్తే జిల్లా ఎంతో వెనకబడి ఉందని వివరించారు. ఈనెల 31 వరకు ప్రవేశాలకు గడువు ఉందని ఆలోపు టార్గెట్ పూర్తిచేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ప్రవేశాలలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ చేసిన అప్లికేషన్లను అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు నిశితంగా ధ్రువీకరణ పత్రాలతో పోల్చి కన్ఫర్మేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా తప్పులు దొర్లితే సమన్వయకర్తలే బాధ్యత వహించాల్సిందని చెప్పారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సమన్వయకర్తలందరూ మాట్లాడుతూ ప్రతి ఏడాది రెగ్యులర్ 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజులు చెల్లింపు గడువు అయిన మీదటే ఓపెన్ స్కూల్ ఫీజులకు గడువు ఇచ్చేవారని, ఏడాది ముందుగానే అడ్మిషన్ల గడువు పూర్తి చేస్తామన్నటం బాధాకరమన్నారు. క్షేత్రస్థాయిలో వస్తున్న పలువురి అభ్యర్థుల అభ్యర్థనల మేరకు నవంబర్ ఆఖరి వరకు కోపం స్కూల్ ప్రవేశాలకు గడువు పెంచాలని రాష్ట్ర కోఆర్డినేటర్ కు ముక్తకంఠంతో విన్నవించారు. అనివార్య కారణాల వలన రెగ్యులర్ తరగతులలో పరీక్ష ఫీజులు చెల్లించలేని వారికి ఓపన్ స్కూల్ ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు కోరారు. గడువు పెంచకపోతే పలువురు విద్యార్థులు విద్యకు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర కోఆర్డినేటర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్,జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లాలోని తిరుపతి పుత్తూరు డివిజన్ల పరిధిలోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాలయం లోని సిబ్బంది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





# నేడు పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి రాక

ప్రజా భూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా మంగళవారంఉదయం 10.45 నిమిషాలకు ఇడుపులపాయం చేరుకుంటారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. వైయస్ జగన్ గారు మూడు రోజుల పాటు పులివెందులలో నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపారు.

# వైకాపా నుండి 20 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



ప్రజా భూమిపులివెందుల

పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం పెదకూడాల గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో దేవిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి,దేవిరెడ్డిశివారెడ్డి,పెద్దమల్లు జగన్ మోహన్ రెడ్డి,పెద్దమల్లు గంగా మహేశ్వర రెడ్డి,పెద్దమల్లు గంగాధర్ రెడ్డి,యమ్మానురు రమేష్ రెడ్డి,అజిగుట్టు పవన్ కుమార్ రెడ్డి,అజిగుట్టు సీతరామి రెడ్డి,నల్లబల్లె రామచంద్రరెడ్డి, దేరంగుల ప్రతాప్, దేరంగులజగన్,దేరంగులవెంకటేష్,దేరంగుల ఆంజనేయులు, వల్లెపు కిరణ్,బత్తల సతీష్,కంచర్ల నాగరాజు,కంచర్ల గంగులయ్య,బిల్లె రాజు,బిల్లె క్రిష్ణయ్య,శివయ్య గారి జయచంద్రా రెడ్డి తదితరులు వైకాపా పార్టీని వీడి టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిడిపి పార్టీలో చేరిన వారికి పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒకటికి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకే ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎన్నికల లో హామీ ప్రకారం దీపావళికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పులివెందుల నియోజవర్గంలో ఇంకా సైకిల్ ఎక్కేందుకు చాలామంది ఎదురుచూస్తున్నారు అన్నారు .వారిని కూడా తొందరలో సైకిల్ ఎక్కించడం జరుగుతుందన్నారు. జగన్ చెప్పిన మాయమాటలకు విసిగిపోయి టిడిపిలో చేరుతున్నారన్నారు. అంతకు ముందుగా బీటెక్ రవికి దేవి రెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి లు గ్రామ ప్రజలతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డుకు భూమి పూజ

పులివెందుల ప్రజా భూమి

పులివెందుల నియోజకవర్గంలో లింగాల మండలం లింగాల గ్రామంలో సిమెంట్ రోడ్డు కు సోమవారం టిడిపి నాయకులు సారెడ్డి గంగాధర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, మహేష్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బిజెపి నాయకులు మహేశ్వర్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుందని, దీపావళికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు. లింగాల గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 6,70,000/- రూపాయల తో మంజూరైన సిమెంట్ రోడ్డు పనికి ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్టు వారు తెలిపారు. ఇంకా పెండింగ్లో ఉన్న రోడ్లన్నీ కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# అన్నదానానికి సహకరించడం అభినందనీయం




ప్రజాభూమి,హిందూపురం టౌన్

సద్గురు యోగి నారాయణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దానానికి దాతలు సహకరించడం అభినందనీయమని సేవా సమితి నిర్వాహకులు రవి శంకర్ పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతో సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం 103వ రోజు 330 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమందేపల్లికి చెందిన రామదాసు సోదరుడి కుమార్తె వివాహం సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి వితరణ గావించారు. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు రవిశంకర్ మాట్లాడుతూ, పేదల ఆఖరికి ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలన్నారు. దాతలకు శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామదాసు కుటుంబ సభ్యులు, గొల్లన్న పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన డిఆర్ఓ





ప్రజాభూమి, అనంతపురము

నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.ను నూతన డిఆర్ఓగా నియమితులైన ఏ.మలోల మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ను కూడా డీఆర్వో మలోల మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం
## -ఆగిన నీటి సరఫరా

ప్రజాభూమి, హిందూపురంటౌన్

గొల్లపల్లి నుంచి హిందూపురం పురపాలక సంఘానికి అవుతున్న నీటి సరఫరాలో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో నీటి సరఫరా నిలిచి పోయినట్లు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, ఎఈ జనార్ధన్ లు తెలిపారు. గొల్లపల్లి నుంచి హిందూపురం నీటి సరఫరాలో భాగంగా మూడు ప్రాంతాలలో పంపింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. ఇందు లో ఎస్ కే డి నగర్ పంపింగ్ స్టేషన్ వద్ద విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉందన్నారు. దీనిని పునరుద్ధరించుటకు మూడు రోజుల సమయం పడుతుందన్నారు. తిరిగి పట్టణానికి నీటి సరఫరా చేయడానికి మూడు రోజులు పడుతుందన్నారు. ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# పేదలు తినే అన్నంపై దుష్ప్రచారమా?
## - ఓల్డ్ టౌన్ అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం
## - త్వరలో మరో 2 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే

ప్రజాభూమి, అనంతపురము

పేదలకు మూడు పూటలా కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్ భోజనం నాణ్యత లేదని దుష్ప్రచారం చేస్తారా? అంటూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రతిపక్ష నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం మధ్యాహ్నం నగరంలోని ఓల్డ్ టౌన్ గుత్తి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, అధికారులు వచ్చారు. అక్కడ భోజనం నాణ్యతను పరిశీలించారు. ఆయన స్వయంగా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆ సమయంలో అక్కడ భోజనం చేస్తున్న కూలీలను అడిగి నాణ్యతపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ భోజనం బాగుందని చెప్పడం విశేషం. అలాగే అన్న క్యాంటీన్ లో శుభ్రతను కూడా ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లు ఏర్పాటు అయిన తర్వాత ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా భోజనం నాణ్యతపై ప్రతి ఒక్కరి నుంచి సంతృప్తి కనిపిస్తోందన్నారు. గత ఐదేళ్లుగా ఈ క్యాంటీన్లు లేక ఎక్కువ ధర పెట్టి హొటళ్లలో భోజనం తినలేక అర్ధాకలితో ఉండేవారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లను ప్రారంభించడంతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అయిందన్నారు. కానీ దీనిపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇది ఎంత మాత్రం సరికాదని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పెద్దాయని భోజనం బాగుందని చెబితే, దానిని మరో రకంగా ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు అదే పెద్దాయనతో నేను మాట్లాడితే.. భోజనం చాలా బాగుందని.. గతంలో కూడా ఇదే విషయాన్ని చెప్పానన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీలేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకే మూడు పూటలా భోజనం పెడుతున్నారన్న సంతృప్తి ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని దగ్గుపాటి అన్నారు. త్వరలోనే మరో రెండు అన్న క్యాంటీన్ లను నగరంలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు గంగారామ్, టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, కురుబ యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇస్మాయిల్, పోతుల మంజునాథ్, సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దీపావళి పండుగ సందర్భంగా షాపు యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. సీఐ సత్యబాబు

## దీపావళి పండుగ జరుపుకొను సందర్భములో పుట్లూరు సి ఐ , పి సత్యబాబు సూచనలు.

ప్రజాభూమి, పుట్లూరు

దీపావళి పండుగ జరుపుకొనే సమయములో ఎంత కాంతి, ఆనందాన్ని ఇస్తుందో... వికటిస్తే అంతే చీకటినీ, విషాదాన్ని తెచ్చిపెట్టి అవకాశం ఉంది. ప్రమాదాలేవీ లేకుండా కేవలం వేడుకగా సంబరంగా దీపావళి పండుగ జరుపుకొనుటకు, ముఖ్యంగా పిల్లల విషయంలో మరియు కళ్లు, చెవులూ, శరీరంను కాపాడుకోను విషయంలో ప్రజలు అందరూ క్రింది జాగ్రత్తలు పాటించాలని కోరుచున్నారు.పోలీస్ మరియు సంబంధిత శాఖలనుండి తప్పనిసరిగా అనుమతులు పొందిన తరువాత మాత్రమే బాణాసంచాలను అమ్మకములు చేయాలి. బాణాసంచా షాపులను మైదానం లేదా ప్రజల నివాసము ప్రదేశంనకు దూరంగా ఉన్న బహిరంగ ప్రదేశములో మాత్రమే ఏర్పాటు చేయాలి. షాపు, షాపులనుకు మధ్య కనీసం 03 మీటర్లు దూరంను తప్పని సరిగా పాటించాలి. ముందు జాగ్రత్తగా తగినంత ఇసుక, నీరును డ్రమ్ములలోనూ మరియు అగ్ని మాపక పరికరములను తప్పనిసరిగా బాణాసంచా షాపుల దగ్గర అందుబాటులో ఉంచుకోవాలి. బాణాసంచాను అక్రమ ముగా తయారు చేయడం, నిలువ ఉంచడం, అమ్మడం, కొనడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరము. అట్టి చర్యలుకు పాల్పడువారిపై చట్టప్రకారము చర్యలు తీసుకొనబడును.ఎట్టి పరిస్థతలలోనూ బాణా సంచాను ఇంటి వద్ద తయారుచేయ కూడదు. అలా చేసినట్లు అయిన, వాటిని సరిగా ఉపయోగిం చడం తెలియనందున పెద్ద ప్రమాదములు జరిగే అవకాశం ఉంటుంది.గుర్తింపు పొందిన, నాణ్యమైన బాణాసంచాను అమ్ముచున్న షాప్ వద్దనే కొనడం శ్రేయస్కరము.బాణాసంచా కాల్చే సమయం లో ముందుజాగ్రత్తగా బక్కెట్ లలో నీళ్ళు, ఇసుకను పక్కనే ఉంచుకోవాలి. చర్మం కాలితే కంగారు పడకుండా తొలుత గాయంపై నీళ్లు ధారగా పడేలా కడగాలి. మంట తగ్గేవరకు అలా కడిగి అప్పుడు డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాలి. గాయాన్ని కడగడానికి గది ఉష్ణోగ్రతతో ఉన్న మామూలు నీళ్ల (ప్లెయిన్ వాటర్) ను వాడాలి. ఐస్ వాటర్ మంచిది కాదు. కాలడం వల్ల అయిన గాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో రుద్దకూడదు. డాక్టర్ దగ్గరికి వెళ్లేవరకు గాయాల్ని తడిగుడ్డతో కప్పి ఉంచవచ్చు. ప్రమాదవశాత్తు కంటికి ఏదైనా గాయం అయినప్పుడు ఒక కన్ను మూసి, ప్రమాదానికి గురైన కంటి చూపును స్వయంగా పరీక్షించి చూసుకోవాలి. ఏమాత్రం తేడా ఉన్నా వెంటనే కంటి డాక్టర్ను సంప్రదించాలి.కాలిన తీవ్రత చాలా ఎక్కువగా సమయాల్లో చేతుల వేళ్లు ఒకదానితో ఒకటి అంటుకుపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటప్పుడు వాటి మధ్య తడిగుడ్డ ఉంచి డాక్టర్ దగ్గరికి తీసుకుపోవాలి.కాలిన గాయాలు తీవ్రమైతే బాధితులకు ఒక్కోసారి శ్వాస సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడు కంగారు పడకుండా వీలైనంత త్వరగా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాలి.పై జాగ్రత్తలు చర్యలు ప్రజలు తూచా తప్పకుండా పాటించాలని పుట్లూరు సి ఐ పి సత్యబాబు కోరారు

# స్పందన లేని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక
## - అధికారులు హాజరైతే ఒట్టు....- అసక్తి కనబరచని ప్రజలు



ప్రజాభూమి, హిందూపురంటౌన్

సెలక్షన్ గ్రేడ్ పురపాలక సంఘం తో పాటు 14 గ్రామ పంచాయతీలతో శ్రీ సత్య సాయి జిల్లాలోని అతి పెద్ద మండలంగా హిందూపురం మండలం విస్తరించింది. ఈ మండలంలో దాదాపు 42 వేల గృహాలతో పాటు సుమారు 2.10 లక్షల మంది జనాభా నివాసం ఉంటున్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యతో బాధపడుతున్నారు. ఆ సమస్యలను పరిష్కరిస్తారని ఎంతో ఆశతో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడానికి వెళితే ఆ ప్రజలకు నిరాశే మిగులుతోంది. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారు. అయితే మండల స్థాయిలో జరిగే మండల, మున్సిపల్ స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆశించిన స్థాయిలో మండల స్థాయిలో ఉండే అధికారులు హాజరు కాకపోవడంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో ప్రజలు పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులతో పాటు, మండల పరిషత్, వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఐసిడిఎస్, ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాల శాఖ, ఏ పి ఎస్ ఆర్ టి సి తో పాటు మండల స్థాయిలో ఉన్న ప్రతి శాఖకు చెందిన అధికారులు హాజరు కావాల్సి ఉంది. అయితే సోమవారం హిందూపురంలో జరిగిన ఫిర్యాదుల వేదికకు రెవెన్యూ, ఐసిడిఎస్, గృహ నిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ, వెలుగు అధికారులు మాత్రమే హాజరయ్యారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చూడాల్సిన రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అధికారులు కార్యక్రమానికి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గత వారం కురిసిన వర్షాలకు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లు అన్ని గుంతల మయంగా మారి, ప్రమాదాలకు నిలయాలుగా మారిపోయాయి. వీటిపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకుని రోడ్లను మరమ్మత్తు చేయించాల్సిన రోడ్డు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఒక్క వారం సైతం కార్యక్రమానికి హాజరు కావడం లేదు. ఇక ఏపిఎస్ఆర్టీసి అధికారులు అయితే కార్యక్రమంలో ప్రారంభం నుండి వారికి మినహాయింపు ఇచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. సెరికల్చర్, హార్టికల్చర్ అధికారులు వారికి తీరిక దొరికినప్పుడు అలా వచ్చి ఇలా సంతకం చేసి వెళుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. . ఇదే విధంగానే మిగిలిన శాఖ అధికారులు సైతం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం మా కోసం కాదనే విధంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై తహసిల్దార్ వెంకటేషు కు వివరణ కోరగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, వారు సూచించిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలి
## -జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
## -మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలి-ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫీ రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలీ డిమాండ్ చేశారు. ఆయా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబావలీ మాట్లాడుతూ,డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ నిధులు దాదాపుగా రూ.3480 కోట్లు విడుదల చేయాలన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్ మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ వాటి గురించి మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికే 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైందని, 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి ఉత్తర్వులు వచ్చాయని, పలు ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్ లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి చేస్తున్నాయని, అయితే ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు, డబ్బు కట్టాలని విద్యార్థులు తమ తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించామని, స్పందించకపోతే నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని, గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసిందని, నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పునః ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. త్వరలో జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాగే హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాలు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తింపజేసేలా చూడాలని, అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వచ్చే విధంగా చూడాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని బాబావలీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు తరుణ్, పవన్, హసేన్, హుస్సేన్, ఆఫ్రిద్, మూర్తి,అనుదీప్, మంజునాథ్, రంగనాథ్, భూతరాజు,సంతోష్, రఘు, కిరణ్, సురేష్, సుదర్శన్, తిప్పేస్వామి, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్
## -మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండమాల



ప్రజాభూమి,మడకశిర

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం లక్ష్యమని మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి పేర్కొన్నారు.సోమవారం రొళ్ల మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింఛన్ల మంజూరు చెయ్యాలని కొత్త ఇల్లు మంజూరు, ఇళ్ల బిల్లులు అందించాలని, తాగునీరు, వన్ బి, అడంగల్, ఈ పాస్ పుస్తకం, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు ఎమ్మెల్యే స్వీకరించారు. తదానంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ సమస్యలతో ప్రజలు ప్రజలు అందించిన వినతులను పరిశీలించి దశాల వారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికేనని ఎమ్మెల్యే అన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాల కారణంగానే ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అన్ని శాఖల అధికారులతో పాటు ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి,రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బి.యస్ గురుమూర్తి,మాజీ జెడ్పిటిసి సన్నతిమప్ప,తెదేపా జిల్లా కార్యదర్శి ఎస్.రవిభూషణ్, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న,క్లస్టర్ ఇంచార్జ్ భరత్,నియోజకవర్గ తెలుగు ఉపాధ్యక్షుడు బాలకృష్ణ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి తెదేపా బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్ప పాళ్యం నాగరాజు,ఆర్.టి.జి.ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, నాయకులు యోగనంద,హేమంత్,రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.

# లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కంచి సముద్రం వాసులు సహకారం.

ప్రజా భూమి ,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయులు నిర్మించనున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామానికి చెందిన నాయకులు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఈడిగ చంద్రశేఖర్ గౌడ్ 10,116 రూపాయలు, మాజీ సర్పంచ్ శ్రీ రామిరెడ్డి 5,116 రూపాయలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాలప్ప 5,116 రూపాయలు, నరసింహారెడ్డి 5,116 రూపాయలు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా ఈడిగ చంద్రశేఖర్ మాట్లాడుతూ, పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి, ప్రజలకు అధికారులకు వారధి వంటి వారన్నారు. సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర అనంతమన్నారు. ప్రధానంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవ చేస్తున్న పాత్రికేయుల కోసం ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలన్నారు. తాను భవన నిర్మాణంతో పాటు ప్రెస్ క్లబ్ కు అవసరమైన మరికొంత సామగ్రిని ఇచ్చేందుకు కూడా సిద్ధమని చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల పాత్రికేయులు సుబ్బరాయుడు, గోవర్ధన్, శివకుమార్, నవీన్ కుమార్ రెడ్డి, నగేష్ లు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677